
రామాయణం

# జాతి జీవనంపై రామాయణ ప్రభావం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# జాతి జీవనంపై రామాయణ ప్రభావం

డా॥ కసిరెడ్డి

నవభారతి ప్రచురణలు
భాగ్యనగర్, ఆంధ్రప్రదేశ్.

ECC NO 235

# అవతరణ

"జాతి జీవనంపై రామాయణ ప్రభావం" అనే ఈ చిన్ని గ్రంథం ఇలా అవతరించడానికి వెనుక కొంత కథ ఉంది. 1980 మార్చి మాసంలో "హిందువులపై రామాయణ ప్రభావం" అనే (రౌద్రి శ్రీరామనవమి) శీర్షికన డా॥ కసిరెడ్డి వ్రాసిన ఆ ఒక్క వ్యాసం ఇందూరు జిల్లా విశ్వ హిందూ పరిషత్ అచ్చు వేసింది. నెల రోజుల్లోనే ఆ ప్రతులు అయిపోయాయి. ఆతర్వాత 1981 ఏప్రిల్‌లో "ఆంజనేయుడే ఆదర్శం" అనే వారి చిన్ని గ్రంథాన్ని కామారెడ్డి విశ్వ హిందూ పరిషత్ అచ్చు వేసింది. ఈ రెండింటిని కలిపి ఓ పుస్తకంగా వేయాలనుకుంటున్న సందర్భంలోనే వారు వ్రాసిన "రామాయణం రాష్ట్రీయ దృక్పథం" అనే వ్యాసం శ్రీరామ కోటి జప యజ్ఞ, గీతా భక్త సమాజం వారి స్వర్ణోత్సవ సంచికలో (జూలై, 1987) అచ్చయింది.

రామాయణ సంబంధాలైన ఈ వ్యాసాలు జాతికి స్ఫూర్తి ప్రదాయకాలనీ భావించి, ద్వితీయ ముద్రణలో ఒకే గ్రంథంగా ఇవి అందిస్తున్నాం, రామాయణ మహా కావ్యం ఎవరి తాహతు ఎంతో అంత అర్థమవుతుంది. రాష్ట్రీయ దృక్పథంతో రామాయణాన్ని అర్థం చేసుకోడానికి ఈ చిన్ని గ్రంథం మార్గదర్శనం చేస్తుందనే ఉద్దేశంతో ఇది మీ ముందుంచుతున్నాం. పరిమిత పరిధిలోనైనా ఈ వ్యాసాలు పఠితలకు సరియైన దిశను అందిస్తాయని ఆశిస్తున్నాం.

విభవ, శ్రీరామనవమి
మార్చి, 1988.

ప్రకాశకులు

# రామాయణం - రాష్ట్రీయ దృక్పథం

రామాయణం చదవడం వల్ల, వినడంవల్ల, చెప్పడం వల్ల రాష్ట్రీయ దృక్పథం ఏర్పడుతుంది. ఈ మహత్తర ప్రయోజనం కొరకే రామాయణం రచింపబడింది. తన జాతినీ, తన ధర్మాన్నీ, తన దేశాన్ని, తన సంస్కృతిని రక్షించుకోవడానికి వ్యక్తిని సంసిద్ధంచేసేగుణం రామాయణానికుంది. అదే లేకపోతే హిందుత్వం ఇన్నాళ్ళుండేదేకాదు. హిందుత్వమే ఈ దేశపు రాష్ట్రీయత. రాష్ట్రీయత అంటే జాతీయత, భారతీయత. జాతిశబ్దం కన్నడ, తమిళ తదితర భాషల్లో ప్రధానంగా కులవాచకంగా వాడబడుతున్నందువల్ల భారతీయతను ప్రతిబింబించే రాష్ట్రీయ శబ్దాన్నే ఈ వ్యాసంలో స్పృశిస్తున్నా.

## రాష్ట్రీయత అంటే !

మరి ఇంతకూ రాష్ట్రీయ, రాష్ట్రీయత, రాష్ట్రీయులు అంటే యేమిటి? అది ఇది అని స్పష్టంగా తేలినప్పుడు ఆ భావాలు రామాయణం వల్ల ఎలా నాటుకుంటాయో, లేదా నాటుకున్నాయో స్పష్టంగా తెలిసిపోతుంది. అందుకే ఈ శబ్దార్థాన్ని మొదట పరిశీలిద్దాం.

ప్రతిదేశానికి ఒక రాష్ట్రీయధ్వజం ఉంది; తమదంటూ భావించే స్థిరంగా ఎల్లలున్న ఓ భూ భాగముంది; తాము ఏర్పరచుకున్న లిఖితాలిఖిత రాజ్యాంగముంది; తమలో పుట్టిన శ్రేష్ఠమానవుల పరంపర ఉంది; తీర్థక్షేత్రాలున్నాయి - నదీ నదాలున్నాయి; వేలయేండ్ల చరిత్రలో జరిగిన ఘరపురాని సంఘటనలకు సాక్షీ భూతంగా నిల్చున్న కొండలున్నాయి;

గుట్టలున్నాయి, దిబ్బలున్నాయి, ప్రదేశాలున్నాయి, వనులున్నాయి, గనులున్నాయి, గ్రామాలున్నాయి, నగరాలున్నాయి, పుస్తకాలున్నాయి. వీటన్నిటికీ ఓ చరిత్ర ఉంది; భౌతికసంస్కృతి ఉంది; భావచైతన్యముంది.

ఇవన్నీ నావి, అని యెవడనుకుంటాడో, యెవడు పరిరక్షిస్తాడో ఎవడు పునరుద్ధరిస్తాడో వాడు రాష్ట్రీయుడు - అదే రాష్ట్రీయత. ఇవి నావి వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత నా మీద ఉంది; అనే భావన, ఒక గ్రంథం వల్ల కలిగినా, ఒక వ్యక్తివల్ల కలిగినా, ఒక సంఘటనవల్ల కలిగినా, ఒక దృశ్య సందర్శనంవల్ల కలిగినా, అంతెందుకు ఒక్క వాక్యంవల్ల కలిగినా- ఒక పదంవల్ల కలిగినా చివరికి ఒక అక్షరంవల్ల కలిగినా చాలు, ఆదేశం నిలబడుతుంది, అజాతి స్థిరపడుతుంది, అధర్మం విస్తరిస్తుంది, అ సంస్కృతి పరిమళాల పూలుపూస్తుంది. మరి ఈ పని రామాయణ గ్రంథం చేస్తుంది. అందులోని పాత్రలు చేస్తున్నాయి, సంఘటనలు చేస్తున్నాయి; దృశ్యాలు చేస్తున్నాయి; అక్షరాలు చేస్తున్నాయి; అక్షర సందేశాన్నందిస్తు న్నాయి. ఈ రాష్ట్రాన్ని, ఈ రాష్ట్రీయుల్ని, రాష్ట్రీయతను సుస్థిరపరుస్తున్నాయి. ఎలా! ఎలా!

## రాముని యాత్ర - నీదీ నాదీ అందరిదీ

ఆశ్రమాల్ని, యజ్ఞకార్యాల్ని విధ్వంసం చేస్తున్న రాక్షసులను అణచివేయడానికి రాజు సహకారం తీసుకోవాలి. అది నాడైనా నేడైనా తప్పదు. విశ్వామిత్రుడు దశరథుని దగ్గరకివచ్చి రామలక్ష్మణుల్ని పంపుమని అడిగాడు. వశిష్ఠుని ప్రేరణతో రాజు అంగీకరించాడు విశ్వామిత్రుని వెంబడి రామలక్ష్మణులు బయలుదేరారు. అంతవరకు అంతో ఇంతో కావ్య శాస్త్రాలు అధ్యయనంచేశారు; విలువిద్య నేర్చుకున్నారు; లోకమంటే ఏమిటో తెలుసుకున్నారు; ఎవరితో ఎలా మెలగాలో అర్థం చేసుకున్నారు; సంస్కారాలు అలవడ్డాయి.

అయితే ధైర్యం, సాహసం, విజిగీష ప్రవృత్తి వారిలో నాటుకో లేదు. ఇవి నాటాడు విశ్వామిత్రుడు. దారిలోనే శస్త్రాస్త్రాల రహస్యాలు తెలిపాడు; ధర్మశాస్త్రాల అంతరంగాల్ని విడమరచి చెప్పాడు; కర్తవ్యాన్ని ప్రబోధించాడు. ఇవి ఏవీ చెప్పకుండా రాక్షసులను చూసుకొమ్మన వచ్చు గదా! అలా చెబితే తాత్కాలికంగా గుర్వాజ్ఞను పాటించినట్లవుతుంది. కాని విశ్వామిత్రు డాశించింది తాత్కాలిక ప్రయోజనం కాదు. రామునికి సుదీర్ఘమైన భవిష్యత్తున్నది. ఆ కాలంలో ఆయనచేసే కార్యాలు రాష్ట్రహిత కారకమై ఉండాలి; ఈ దూరదృష్టే రామునికిన్ని చెప్పించింది, అన్ని కార్యాలు చేయించింది. ఆశ్రమాల్ని పరిరక్షించడం; యజ్ఞ నిర్వహణలో కలుగుతున్న ఆటంకాల్ని నిరోధించడం నాడైనా నేడైనా తప్పదు గదా! ఈ జాతిజీవన సాంస్కృతిక మూల్యాల్ని పరిరక్షించే రాష్ట్రీయ శక్తి నిర్మాణానికి రామాయణం లోని ఇలాంటి సంఘటన లెన్నో దోహదం చేశాయి.

పందొమ్మిదవ శతాబ్దం పూర్వార్ధంలో ఈ దేశపు విద్యావిధానాన్ని నాశనం చెయ్యాలనే ఆలోచన ఆంగ్లేయులకు వచ్చింది. అందుకే ఈ దేశాన్ని మూడు భాగాలుగా విభజించి, ఆడమ్సు-హెన్రీ - మన్రోలను నియమించి నివేదికలు తెప్పించారు. ఆనాడు ఈ దేశంలో 62% ఏదో ఒక విద్య నేర్చుకున్నవారే అని ఆ నివేదికలు తెలిపాయి. విద్యతోబాటు రాష్ట్రీయ భావం జాగరిత మవుతున్నట్లు తెలిసిపోయింది. ఈ విద్యనూ-ఈ రాష్ట్రీయ భావాన్ని అంతం చెయ్యాలి; భారతీయుల్ని ఆంగ్లమానస పుత్రులయ్యేట్టు చేయాలి. గంగెద్దుల్లా తలూపే గుమస్తాలుగా తయారు చెయ్యాలి అనే ఆలోచనతో ఆంగ్లేయులు మెకాలే విద్యావిధానం దేశంలో ప్రవేశపెట్టారు. ఆనాటి ఆశ్రమవిద్యకూ స్వాధ్యాయాధ్యయనానికీ రాక్షసులు చీడపురుగు లయ్యారు; ఇవాళ ఇంగ్లీషు వారయ్యారు. రామాయణ

సందేశానుగుణంగా రాష్ట్రీయులు నడుంకట్టి ఉన్నట్లయితే రాష్ట్రీయ ద్రోహుల విద్యావిధానం వచ్చేదే కాదు. అయినా పరిపాలకుల ఖలాన్ని, జులుంనూ, కపటోపాయాల్ని ఎదిరించే సంఘటితశక్తి ఆనాడు కొరవడడం వల్లనే ఇన్ని వికారాలు అక్కడ చోటు చేసుకున్నాయి.

## కంటకాకీర్ణ పథంలో

యజ్ఞరక్షణానంతరమే రాముని మిథిలా యాత్ర ప్రారంభమైంది. దారి మధ్యలో విశ్వామిత్రుడు ఎన్నో కథలు చెప్పాడు. తన ఉత్థానపతనాల్ని వివరించాడు; గంగావతరణం బోధించాడు; అహల్యా శాపవిమోచనం వర్ణించాడు. ఇవన్నీ సుదీర్ఘ ప్రయాణంలోని పాథేయాలా ! కావు; రాష్ట్ర హితకారకమైన శ్రీరాముని భవిష్యజ్జీవన కంటకాకీర్ణ పథాన్ని నిష్కంటకం చేసుకోడానికి తోడ్పడేవి; ఆలోచించి నిర్ణయాలు తీసుకోడానికి ఉపకరించేవి; రాముని నెపంతో భారతీయ వ్యష్టిజీవనానికి - సమిష్టిజీవనానికి సార్వకాలీన సందేశాల నందించేవి.

శ్రీరాముడు కల్యాణరాముడయ్యాడు. సీతమ్మతో అయోధ్యకు వస్తున్నాడు. పెళ్ళి పసుపుబట్టలతో ప్రకాశిస్తున్నాడు. పరశురాముడు పరీక్షించాడు. శ్రీరాముడు నెగ్గాడు; దీని అర్థమేమిటి! సుఖశాంతులతో ఉండు; సంతోషంగా ఉండు; వైభవంతో ఉండు. కాని ఈ సుఖశాంతుల్ని, ఈ సంతోషాన్ని, ఈ వైభవాన్ని రక్షించుకునే శక్తితో ఉండు. అదే లేనినాడు కింకేం మిగలదు.

## రాష్ట్రదేవోభవ

మతసామ్రాజ్యవాద దురహంకార శక్తులు, సోషల్ సామ్రాజ్యవాద దురహంకారశక్తులు భారతీయ వైభవాన్ని కబళించడానికి చేసిన యత్నాలు

చేస్తున్న ప్రయత్నాలు త్రిప్పికొట్టే శక్తి లేకపోతే కల్యాణం ఉండదు - సుఖశాంతులుండవు. పరశురాముని పరీక్షకు సరియైన సమాధానం ఆనాడు లభించింది. కల్యాణమయమైన భారతరాష్ట్రీయ జీవనానికి పరీక్షాకాలం సమీపించిన ప్రస్తుత సమయంలో "సంఘేశక్తిఃకలౌయుగే" అనే వాక్యాన్ని సార్థకం చేయాలి. "రాష్ట్రదేవోభవ" అంటూ రాష్ట్రాన్ని ఉపాసించాలి. ఆ రామాయణార్థ పథంలో పయనిస్తున్న కార్యకర్తల అడుగుల్లో అడుగులు వేయాలి.

శ్రీరాముని ప్రస్థానంలో మరోఘట్టం అయోధ్యను వదలి అడవికి వెళ్ళడం. ఇది పితృవాక్య పరిపాలనఅని మనం మురిసిముప్పొందుంకావచ్చు. కాని అంతర్గతార్థం మరొకటున్నది. ఏ దేశానికైనా పరిశ్రమలు (వ్యవసాయం, గోపాలన, వస్తూత్పత్తి) మూలకందాలే, అయినా ఆయువుపట్టులు మాత్రం విద్యానిలయాలే. ఆనాడు అలాంటి విద్యానిలయాలు ఎక్కువగా అరణ్యాల్లోని ఆశ్రమాల్లోనే ఉన్నాయి. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఏలే ప్రభువులది. ప్రభువు పరాకు వహిస్తేచాలు రాక్షసుల అగడాలు మితిమీరుతుండేవి. ఈ ఆగడాల్ని అరికట్టే అవకాశం కూడా లభిస్తుందని శ్రీరాముడనుకున్నాడు. పదునాలుగేళ్ళు అరణ్యవాసంలో ఉన్నాడు. తోడు సీత ఉన్నది; లక్ష్మణుడు ఉన్నాడు. చివరి సంవత్సరంలో మాత్రమే సీతాపహరణం జరిగింది. అయితే ఈ పదమూడేళ్ళ పైచిలుకు కాలంలో ఈ ఆశ్రమాల్ని, ఈ విద్యాలయాల్ని పరిరక్షిస్తూ వచ్చాడు శ్రీరాముడు. ఎందుకీ పరిరక్షణ! వ్యక్తిగా తనకుకలిగే లాభాలేం లేవే! ఇది రాష్ట్ర హిత కార్యం. వనాలను నందనవనాలుగా మార్చిన కార్యాం. పులీ మేకా కూడా సఖ్యంగా ఉండడానికి శాంతిని ప్రస్థాపింపచేసిన మహాకార్యం. ఈ కార్యంలో రామునికి మనుష్యుల సహకారమేకాదు, సర్వప్రాణుల సాయం లభించింది. ప్రకృతే పరవశించితోడుగా నిలచింది. స్వీయకార్యానికి ఒక్కో-

సారి అందరి మద్దతు లభించకపోవచ్చు కాని పరహిత కార్యానికి, పరమ హితకార్యానికి సర్వప్రపంచ సహకారం లభిస్తుందనేది మాత్రం సత్యం.

## అధర్మాన్ని యెదిరించు - ధర్మవారధి నిర్మించు

అయినా ఒక్కోసారి అధర్మం ధర్మంనెత్తిన కూచుంటుంది. తన పైశాచికబలంతో ధర్మానికి గ్లాని కలిగిస్తుంది. ధీరచిత్తంతో ధార్మికుడు ఆ అధర్మాన్ని యెదుర్కోవాలి. రాముడు ధీరచిత్తుడైన ధర్మమూర్తి; రావణుడు అధార్మికుడు; సీతధర్మం. ధర్మాన్ని అధర్మం అపహరించింది. రాముని హృదయం చలించగా అధర్మాన్ని అణచాలనే నిశ్చయించాడు. ఆటంకాలన్నీ అధిగమిస్తూ సుగ్రీవునితో స్నేహం చేశాడు. వనచరులెందరినో సమకూర్చుకున్నాడు. ఆంజనేయుడు పెద్ద బంటయ్యాడు. నలనీల అంగదాదులు బాసటగా నిలిచారు. సీత లంకలో ఉన్నదన్న సంగతి తెలిసి పోయింది. సంఘటితశక్తితో వారధి నిర్మాణం జరిగింది. రాయబారాలు విఫలమైనాయి. రావణునితో యుద్ధం జరిగింది. రావణుడు మరణించాడు అధర్మం అడుగంటింది. ధర్మం ప్రకోపించింది.

పైకి ఇది రామకథగా కనిపిస్తుంది. ఆయన భార్యను ఆయన తెచ్చుకున్నాడనిపిస్తుంది. ఆఁ యేముంది రామాయణం "ఆలి పంచాయతే" అని తేలిపోతుంది. ఇంతేనా! రామాయణమంతా ఇంతేనా! పైపైగా చూచి చప్పరించే వాళ్ళకింతే. కాని దీని వెనుక రాష్ట్రానికో సందేశమున్నది, రాష్ట్రీయశక్తులకొక ఉపదేశమున్నది.

నీ ఇల్లు పచ్చగా ఉన్నది; ధనధాన్యాలతో తులతూగుతున్నది; తాను కష్టించి ఉత్పత్తి చేసుకోలేని దోపిడీదారు కన్ను కుట్టింది. నీ ఇల్లు దోచుకొని, నీ ధనధాన్యాల్ని కాజేయాలనుకున్నాడు. వాడు కొత్త కొత్త ఆయుధాలిందుకొరకే సమకూర్చుకుంటున్నాడు. వాడు అంగ బలాన్ని ఆర్థ

దోపిడీకే పెంచుకుంటున్నాడు వాడిది దురాక్రమణ తత్త్వం; దోపిడీ మనస్తత్వం. నీ ఇంటినీ, నీ ఆస్తినీ, నీ తల్లినీ, నీ చెల్లినీ, నీ భార్యనూ నీ పిల్లలనూ అపహరించి తన భోగ వస్తువులుగా వాడుకొనే దుర్మార్గపు మనస్తత్వం వాడిది. మరి అలాంటి దుర్మార్గులకు బుద్ధి చెప్పడానికి ధర్మవారధి నిర్మాణం కావాలి; ధార్మికశక్తుల పునరేకీకరణలు జరగాలి. అదే జరిగింది రామాయణంలో ! ఆ కారణాన్నే రాముడు విజయం సాధించాడు.

## సంఘటనా వారధి

నిజమే మరి ఈనాడు రాష్ట్రహిత శక్తులు ఆ విజయాన్ని భావించి ఎలాంటి స్ఫూర్తి పొందాలి! తన దేశమే తన ఇల్లుగా భావించాలి. ఈ ఇంటిని ఆక్రమించి, ఈ సంపదను అనుభవించి తమ సొంతం చేసుకోవాలనుకునే ఆసురీశక్తులే దురాక్రమణ శక్తులుగా భావించాలి, ఈ అధార్మిక ఆసురీ శక్తులను తరిమిగొట్టడానికి భారతీయులందరూ ఏకం కావాలి. కుల, వర్ణ, వర్గ, భాష, ప్రాంతీయ భేదాల్ని విడనాడాలి. కుటిల రాజకీయాల బురదగుంటలో ఇరుక్కుపోకుండా వాటికి అతీతంగా సాంస్కృతిక సమైక్యతా చైతన్య శంఖాన్ని పూరించాలి ఆనాడు రాముడు వనచరులందరినీ కలుపగలిగాడు అంటే ఈనాడు ఈ రాష్ట్ర పౌరులందరినీ మనం కలుపగలగాలి; ఆనాటి సంఘటన ఈనాటి సంఘటనకు ప్రేరకం కావాలి. ఆ సంఘటనా వారధే నేటి ధర్మ వారధికావాలి. ఆనాడు రామునికి విజయం సిద్ధించిన విధంగా ఈనాడు ఇక్కడపుట్టి, ఇక్కడ పెరిగి, ఇదే నా మాతృభూమి, ఇదే నా కర్మభూమి, ఇదే నా పితృభూమి, ఇదే నా పుణ్యభూమి, ఇదే నా సర్వస్వం అనుకునే రాష్ట్రీయునికి విజయం సిద్ధిస్తుంది. ఈ ఆశనే, ఈ ఆదర్శాన్నే రామాయణం ప్రతి భారతీయుని హృదయంలో నాటుతుంది; రాష్ట్రీయ దృక్పథం కలిగిస్తుంది.

రావణవధ జరిగింది. రాముడు విజయం సాధించాడు. ఇక అయోధ్యకు వెళ్ళాలి. ఆ సమయంలో లక్ష్మణునికో చాపల్యం కలిగింది. అయోధ్యకెందుకు వెళ్ళేది! ఈ సుందర శ్రీలంకలోనే ఉందాం అన్నాడు. రామునికామాట రుచించలేదు.

## జననీ జన్మభూమి

లక్ష్మణా! ఈ లంక బంగారుది కానిగాక నాకు రుచించదు సుమా! కన్నతల్లీ, కన్న నేలతల్లీ స్వర్గంకన్నా మిన్నరా తమ్ముడా!" అన్నాడు రాముడు.

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అన్న రామన్న మాట ఈనాటికీ తారకమంత్రమే. హిందువులందరూ అనునిత్యం గుర్తుంచుకోవలసిన మాట జపించవలసినమాట; నేలతల్లి సేవచేసి తరించవలసిన మాట.

ఎందుకామాట రామన్ననోట వచ్చింది. ఏనాడైనా ఈ హైందవీ సంతానం, ఈ భారతమాత ముద్దుబిడ్డలు కన్నతల్లినీ కన్న నేలతల్లినీ మరచిపోతారని ఆనాడే రాముడనుకున్నాడా! ఇంత దూరదృష్టి ఆ రామయ తండ్రికెందుకు కలిగింది! మరచిపోతే పారతంత్ర్యంలో పడి గిలగిల కొట్టుకుంటారని చేసిన హెచ్చరికనా ఇది!

నిజమే! ఆ హెచ్చరికను ఈజాతి మరచిపోయింది. "చిన్ని నా బొజ్జకు శ్రీరామరక్ష"గా వ్యవహరించింది "తన దుకాన్ తన మకాన్" ఇదే సర్వస్వం అనుకుంది. ప్రజా ప్రతినిధులైన రాజులు కుర్చీలెలా నిలుపుకోవాలా అని తాపత్రయ పడ్డారు "గంగేచ యమునేచైవ ..." అని సంకల్పం చెప్పుకొని తన ఇంటివెనుక నీళ్ళే గంగ నీళ్ళు అని భావించే స్థితి

స్థితి సన్నగిల్లింది. తీర్థయాత్రల ప్రాధాన్యం - పరమార్థం "రాష్ట్రీయ చైతన్యమే" అనే సంగతి మరచిపోయారు. అధికారులు భోగలాలసులయ్యారు. కుల, వర్ణ, వర్గ వైషమ్యాలు పెల్లుబికాయి. అంటరానితనం వెంటాడింది. అంతర్యుద్ధాలు మొదలయ్యాయి. పరాయి కిరాతక సైన్యాల దోపిడీకి దేశం గురిఅయ్యింది; దేశ జనత గురిఅయ్యింది. అఖండ భారతం మీద జరిగే ఆక్రమణలు చూసైనా ఆ రామన్న చెప్పిన రాష్ట్రీయ తారక మంత్రం గుర్తుకురాలేదు. ఫలితం వేయేండ్ల బానిసత్వం. అయితే మన అదృష్టం కొద్దీ వేద - ఉపనిషత్తు - రామాయణ భారత - భగవద్గీతాది గ్రంథాల ప్రచారం బహుళంగా జరిగింది. ఆధ్యాత్మిక తత్త్వం స్వాతంత్ర్య శంఖారావం చేసింది. విద్యారణ్య - సమర్థ - వివేకానంద - దయానంద - రామతీర్థ - అరవిందాది మహర్షుల పిలుపులు రాష్ట్రీయోద్యమానికి పునాదులు వేశాయి. అప్పుడు జనని గుర్తుకు వచ్చింది; జన్మభూమి గుర్తుకువచ్చింది

విషాదయోగంలో మునిగిపోయిన అభినవ భారతార్జునులు మేల్కొన్నారు. "హతోవా ప్రాప్యసి స్వర్గం - జిత్వావా భోక్ష్యసే మహీం" (చనిపోతే స్వర్గం - విజయం సాధిస్తే దేశం) అనుకున్నారు. రామాయణ భారతాది గ్రంథాలే రాష్ట్రీయోద్యమానికి ఊపిరిపోశాయి. ఆ గ్రంథ నాయకుల ఆదర్శాలే ఈ ఉద్యమ నిర్మాతలకనుసరణీయాలైనాయి. ఆ కారణాన్నే రామాయణం రాష్ట్రీయ గ్రంథమయ్యింది. మరీ ఉత్తర భారతంలో పంచమవేద మయ్యింది. ఏనోటవిన్నా ఈనాడు ఆ రామన్న నోటిమాట వినబడడానికి కారణం అదే !

## సీతాపరిత్యాగం

అందరూ అయోధ్యకు వచ్చారు. శ్రీరామ పట్టాభిషేకం జరిగింది. ప్రజలందరూ సుఖంగానే ఉన్నారు. సీతమ్మతల్లి విషయంలో నిందపుట్టింది.

సీత పరిశుద్ధ అని రాముని మనస్సు చెప్పింది. (అంతరాత్మాచ మేవేత్తి సీతా శుద్ధాం యశస్వినీమ్) అయినా ప్రజానురంజకానికై తన సర్వస్వాన్ని పరిత్యజిస్తాను. చివరకు సీతనైనా సరే అని రాముడిదివరకే ప్రతిజ్ఞచేశాడు. ఆ ప్రజలకోరకే తన అర్ధాంగిని పరిత్యజించాడు. ఎదకోత వర్ణనాతీతం, అయినా భరించాడు. ఎవరికొరకు రాష్ట్రీయుల కొరకు, రాష్ట్ర హితం కొరకు. ప్రజాసంక్షేమం నిమిత్తం స్వీయ సుఖాన్నయినా పరిత్యజించు మనే ఈసన్ని వేశం చెబుతుంది. రాష్ట్రం, ధర్మం, సంస్కృతి నిలబడాలంటే ఈ త్యాగాలు తప్పని సరి! ఇలాంటి త్యాగాలు చేసినవారే మహాపురుష లవుతారు; పురుషోత్తములవుతారు. ఈ ధరిత్రి వారినే ఆదర్శంగా స్వీక రిస్తుంది. అందుకే ఆనాటి రామరాజ్యం ఈనాటికీ ఆదర్శ రామరాజ్యంగా పరిగణించడం జరుగుతోంది. గాంధీజీ కలలుగన్న రామరాజ్యం కూడా ఇదే.

ఈ రాముని ప్రస్థానంలో ఎందరో తోడ్పడ్డారు. రాముడు రాష్ట్ర దేహమైతే, ఆ తోడ్పడ్డ వారందరూ అవిభాజ్యమైన అవయవాలు. దేహా గమనానికి అవయవాల సంపూర్ణ సహకారం అవసరం. ఆ రాష్ట్ర దేహానికి రాష్ట్రీయతే ఆత్మ; ఆ ఆత్మకు నాశంలేదు. ఉంటే ఈ దేశం ఉండదు. ఈ దేహం ఉండదు. ఇవి ఇంతకాలం ఉన్నాయంటే, సర్వకాలాల్లో ఉంటా యంటే ఈ రాష్ట్రీయాత్మ ఆ ఆశ్రమవాసుల్లో, ఆ వనచరుల్లో ఆ మహా జనుల్లో ఇంకా ఉండడమే. అయినా, "కోతులు రామునికి సేవచేశాయి, రాష్ట్రానికేం సేవచేశాయి. పక్షులు కూడా రామునికే దాసోహమన్నాయి. రాష్ట్రానికేం చేశాయి" అని ప్రశ్నించే పుణ్యపురుషులు అప్పుడూ ఇప్పుడూ ఉండనే ఉన్నారు. "దేశం కొరకు మీరేం చేశా"రంటే నోరు మూసుకునే వాపతుగాళ్ళే వీళ్ళయినా, వీళ్ళను గుడ్డిగా అనుసరించే వారికొరకయినా సమాధానం చెప్పాలిమరి.

## రామదండు రాష్ట్రీయత

కోతులు రామదండు, రాష్ట్రీయోద్యమంలో దుగ్గిరాల గోపాల కృష్ణయ్య భజనపరులైన స్వయం సేవకదళం పేరుకూడా రామదండే. ఈ దండుకు ఆ దండు స్ఫూర్తి. కోతులుగా ఈనాడు చాలా మంది భావించే ఆంజనేయ, సుగ్రీవ, అంగదాదులు వనచరులే; వాళ్ళ వాలం ఒక ఆయుధం మాత్రమే. ఆంజనేయుడు సత్య శివ సుందర స్వరూపుడు. సుగ్రీవుడు స్నేహశీలి. అంగదుడు మహాపరాక్రమవంతుడు. ఈ వనచర జనమంతా సంఘటితమయ్యింది, ఒక్క వేదిక మీదికి వచ్చింది, ఒక్కమాట విన్నది, ఒక్క బాటను నడిచింది.

సీతమ్మ తమ తల్లే, ఆ తల్లికి జరిగిన అన్యాయం మొత్తం దేశానికి జరిగిన అన్యాయమే. సీత విముక్తి దేశానికి విముక్తి, రామకార్యం రాష్ట్ర కార్యమే! ఈ భావన నాటి ఆ వనచరుల ద్వారా ఇవాళ భారతీయులు పొందాలి. సంఘటిత రాష్ట్రీయ సచ్ఛక్తి ముందు ఏ దుశ్శక్తి నిలవదని గ్రహించాలి. ఇదే వనచరుల సేవలోని పరమార్థంగా భావించాలి.

## పక్షుల ఆత్మార్పణం

సీతాపహరణం చూసిన జటాయువు రావణునితో భీకరంగా పోరాడింది. రావణున్ని ఓడించడం సీతను రక్షించడం అసాధ్యమని ఆ పక్షికి తెలుసు. కాని కొంత కాలం ఆ రావణున్ని తాను నిల్వరించగలిగితే శ్రీరాముడు వస్తాడేమో! సీతమ్మ తల్లిని రక్షిస్తాడేమో! అదివరకు ఒకే ఒక్కసారి సీతను చూస్తూ ఉండుమని రాముడు కోరాడు. ఆ కోరికను తీర్చడానికి తన ప్రాణమే పణంగా పెట్టడమా! లేకపోతే తాత్కాలిక ఆవేశంతో తీసుకున్న నిర్ణయమా! ఒక మహాఫలాన్ని ఆశించి చేసే మహా యజ్ఞంలో ఎన్ని సమిథలో పడతాయి. అందులో తానొక సమిథ అనుకునే రావణుని పైకి దూకిందా!

ఎలాగైతేనేం, భీకర పోరాటంలో క్షతగాత్రయై నేలకొరిగింది. ఆ తర్వాత రామలక్ష్మణులు ఒక మహాత్మునికి మరణానంతరం జరిపిన కర్మ కాండలాగా దహనాది క్రియలు నిర్వర్తించారు. ఓ గద్దనే ఇంత గౌరవించిన ఈ దేశంలో కాలం కర్మం కాలి మనుషులకేం పుట్టింది! రాముడు పుట్టిన దేశమా ఇది అని బాధ పడాల్సిన కర్మేం పట్టింది! జటాయువు లాంటి ఆత్మార్పణ భావన భారతీయుల్లో కొరవడ్డ కారణంగా ఇన్ని అనర్థాలు జరిగాయా! ఇప్పటికైనా కళ్ళు తెరవాల్సిన అవసరం ఉంది.

అనాడు జటాయువు సీతామాతను భారతమాతగానే భావించిందని ఈనాడు మనం అర్థం తీసుకోవాలి. కన్నతల్లినే కాపాడ్డానికి, కన్నకొడుకు పూనుకోకుంటే మరెవరు పూనుకుంటారని ప్రశ్న వేసుకోవాలి. సుప్త రాష్ట్రీయ చైతన్యాన్ని మేల్కొల్పి సీతా భారతి పరిరక్షణలో ప్రతి వ్యక్తి జటాయువు కావాలి. రెక్కలుడిగిపోయి చేతకాక సంపాతిలాగా ఓ మూలన పడివుంటే హనుమదాదుల వంటి రాష్ట్ర హితచింతకులకు మార్గోపదేశం చేయాలి. ఆ పక్షుల కథవిని అయినా ఈ పక్షులు నేర్చుకుంటే అంతకంటే కావలసిన దేమున్నది.

## సన్యాసులా! సాహసులా!

ఇదం బ్రాహ్మ్యం ఇదం క్షాత్రం అంటూ రాష్ట్రీయోద్యమంలో దూకిన సంతాల్ సన్యాసుల నొక్కసారి స్మరించుకుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. తమ దర్శనాలతో ఈ ఇలాతలాన్ని పునీతం చేసిన ఏ మహర్షి అడుగు జాడల్లో వీరు నడిచారో! హిందూ ధర్మ సామ్రాజ్య నిర్మాణానికి ప్రేరకుడైన విద్యారణ్యుడు వీరికి మార్గదర్శి అయ్యాడా! తన గుండెనిండా శక్తి నింపుకున్నా శక్తే ఊపిరిగా జీవించుమని ప్రబోధించి, హిందూ సామ్రాజ్య పట్టాభిషేక దినోత్సవం జరిపించి శివాజీని తీర్చిదిద్దిన సమర్థ రామదాసు

వీరికి స్ఫూర్తినందించటానికి! లేకపోతే ఆ రామాయణంలోని ఋష్యశృంగ, విశ్వామిత్ర, వశిష్ఠాది మహా మునులే వీరికి ఊపిరిపోశారా!

రాజు చేతిలోని రాజదండంకన్న సన్యాసి చేతిలోని ధర్మదండానికే అనాదిగా తలవంచింది ప్రజ. "దురాక్రమణ శక్తుల ధాటికి తట్టుకోలేక రాజదండం మట్టి గరిచినప్పుడల్లా ధర్మదండం ప్రజల్ని మేల్కొల్పుతుంది." సరిగ్గా రామాయణంలోని మహర్షులందరూ ఇదేపని చేశారు. రాష్ట్రహితార్థం కోసమే వారు బ్రతికారు; రాష్ట్రహితార్థమై వారు మరణించారు.

## ఎందరో మహానుభావులు :

రాముణ్ని నది దాటించిన గుహుడు, తన ఎంగిలి తినిపించిన శబరి అహితం చేస్తున్నాననుకొని హితమే చేసిన మంథర, రావణునికి ధర్మాధర్మాల్ని ఉపదేశించిన మండోదరి, అన్న అన్యాయాల్ని భరించలేక రాముణ్ని శరణన్న విభీషణుడు, అధికారాన్ని ఆశించక పాదుకలతో పరిపాలన కొనసాగించిన భరతుడు - ఒక్కరా ఇద్దరా అందరికి అందరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించిన వారే; రాష్ట్రదేవోపాసన చేసినవారే.

ఈ విధంగా ప్రబల రాష్ట్రీయ దృక్పథాన్ని వ్యక్తిలో నిర్మాణం చేసే రామాయణం లోతుల్లోకి పోతే మరెన్నో విషయాలు బహిర్గతమవుతాయి. అభినవ భరతఖండ సంక్లిష్ట పరిస్థితుల్ని రాష్ట్రీయ దృక్పథంతో విశ్లేషించినప్పుడు ఎవడు రాష్ట్రీయుడో, ఎవడుకాడో ఇట్టే తెలిసిపోతుంది.

ఈ మట్టిని ప్రేమించేవాడు రాష్ట్రీయుడవుతాడు; నిందించేవాడు రాష్ట్రద్రోహి అవుతాడు. ఇక్కడి నదీనదాల్ని దైవతాలుగా తలచేవాడు రాష్ట్రీయుడవుతాడు: తలచకుండా నిరసించేవాడు రాష్ట్రద్రోహి అవుతాడు. ఇక్కడ ఆవిర్భవించిన ఆర్షసాహిత్యాన్ని దేశకాల పరిస్థితుల కనుగుణంగా సమన్వయించి పలికేవాడు రాష్ట్రీయు డవుతాడు; ఈ సాహిత్యాన్ని నిందించే వాడు రాష్ట్రీయద్రోహి అవుతాడు. ఈ సనాతన ధర్మంలో అనాదికాలం నుండి గురువుగా సంకేతింపబడుతూ వస్తూన్న భగవధ్వజంముందు తల వంచేవాడు రాష్ట్రీయుడవుతాడు; తలవంచని వాడు రాష్ట్రద్రోహి అవు తాడు. ఇక్కడ పుట్టిన అమరభాషనూ దాని పుత్రికల్నీ అభివృద్ధి పరచే వాడు రాష్ట్రీయుడవుతాడు; అభివృద్ధి పరచకుండా తూలనాడేవాడు రాష్ట్రద్రోహి అవుతాడు. ఇక్కడి మహర్షుల్నీ, సంస్కర్తల్నీ, శ్రేష్ఠుల్నీ, రాష్ట్రీయ వీరుల్నీ, దేశభక్తుల్ని గౌరవించి ఆరాధించేవాడు రాష్ట్రీయుడవుతాడు; అగౌరవపరచేవాడు రాష్ట్రీయ ద్రోహి అవుతాడు. ఇక్కడి దేవాలయాల్నీ, విద్యాలయాల్నీ, మఠమందిర ఆశ్రమాల్నీ, పరమ పవిత్రంగా భావించేవాడు రాష్ట్రీయుడవుతాడు; భావించని వాడు రాష్ట్ర ద్రోహి అవుతాడు. కుల, వర్ణ, వర్గ, ప్రాంతీయ, భాషా, మత, పంథాలమధ్య సమన్వయాన్ని సాధించి రాష్ట్రీయతా ఏకసూత్రంలో బిగించే ప్రయత్నం చేసేవాడు రాష్ట్రీయుడవుతాడు. ఇజాలపేరిట వైషమ్యాల్ని రెచ్చగొట్టి తన పబ్బం గడుపుకునేవాడు రాష్ట్రీయ ద్రోహి అవుతాడు.

ఈ విధంగా ఈ దేశ పౌరునిలో రాష్ట్రీయ దృక్పథం ఏ గ్రంథం కలిగించినా, ఆ గ్రంథం సమాదరణీయమే అవుతుంది. మనను విడదీసి మన ఇంటికి చిచ్చుపెట్టి, మన నాశనాన్ని కోరే గ్రంథాలకన్నా, మనల్ని కలిపి ఉంచి మన అభ్యుదయాన్ని రాష్ట్రాభ్యుదయాన్ని

ఆకాంక్షించే గ్రంథాలు నిత్యపారాయణ గ్రంథాలవుతాయి. నింగీ, నేలా, నీరూ, నిప్పూ ఉన్నంతకాలం ఉంటాయి; అన్నీ పోయినా ఆనాదాలు రోదసి కుహరంలో ప్రతిధ్వనిస్తుంటాయి. కడుపులో కెలుకుతుంటాయి. గుండెను కదలిస్తుంటాయి. సుప్తరాష్ట్రీయాత్మను మేల్కొల్పుతుంటాయి. రామాయణంలాగే సార్వకాలీనమై సార్వజనీనమై పరంజ్యోతిలా వెలుగుల్ని చిమ్ముతుంటాయి.

## భారత్ మాతాకీజై

# ఆంజనేయుడే ఆదర్శం

హిందూ ధార్మిక సాహిత్యం మానవుణ్ని దివ్యునిగా తీర్చి దిద్దే అనేక తత్త్వాల్ని, అనేక సిద్ధాంతాల్ని ప్రతిపాదించింది. ఒకనాడు యావత్తు హిందూదేశంలో వేద విజ్ఞానం, ఉపనిషత్ వేదాంతం, స్మృతి శాస్త్రం పల్లె పల్లెకూ తెలుసు, పిల్ల పిల్లకూ కొంత కొంతన్నా తెలుసు. వేద ఉపనిషత్ స్మృతి విషయాలు అల్పమేధస్సుకు మరీ గహనాలై దుర్గ్రాహ్యాలైన తరుణంలో పౌరాణిక సాహిత్యం అవిర్భవించింది. అర్థం కాని విషయాల్ని కథాప్రసన్నత ద్వారా అర్థమయ్యేట్లు చేయడం జరిగింది. అంతే కాకుండా ఆకథలోని పాత్రలద్వారా సమాజానికి సందేశాల్ని అందించడం జరిగింది. కేవలం సందేశాలే కాకుండా ఆచరణాత్మకమైన ఆదర్శాల్ని ప్రబోధించడంకూడా జరిగింది.

ఇదంతా మన ప్రాచీనులు జ్యోతిర్మయమైన వాఙ్మయాన్ని ప్రచార సాధనంగా స్వీకరించి చేశారు. ఈ సాహిత్యం ఆవిర్భవించిన కాలంలో ఈ సాహితీ నిర్మాతలకు వ్యక్తి ప్రేయస్సు విశ్వశ్రేయస్సే ప్రధాన ఆశయంగా ఉన్నది. ఎందుకంటే వారికి ఆనాడు నిహితస్వార్థాలుండి నట్లుగా ఎలాటి దాఖలాలు ఆ సాహిత్యంలో కనిపించవు. నిస్వార్థ సేవా భావాలున్న అనేక పాత్రల్ని పురాతన సాహిత్యంలో సృష్టించి వాటిద్వారా సార్వకాలీన సార్వజనీనమైన సందేశాల్ని ఆ మహామహులందించారు.

# గుండె గుండెలో గుడి

అలాంటి పాత్రల్లో హిందూ ప్రజానీకం గుండె గుండెలో గుడి గట్టుకొని నిల్చిపోయిన పాత్ర ఆంజనేయుడు. ఆధీశాలిని ఆశక్తి శాలిని ఈ దేశంలో తలవని స్త్రీ, కొలవని పురుషుడు లేనేలేడు. అందరి హృదయాల్లో నిలిచిపోయిన ఆ మహామహుని దివ్యమూర్తిమత్వాన్ని రామాయణగాథ ఈ సమాజానికి అందించింది. దేశదేశాలలో మతమతాంతరాలలో సృష్టింపబడ్డ పౌరాణిక పాత్రల్లో హనుమంతునివంటి పాత్ర నభూతో నభవిష్యతి. రామయణ మహాగాథలో సత్య శివసుందర స్వరూపమైన పాత్ర హనుమంతుడు; బాల్యంనుండి మొదలుకొని చిరంజీవిగా వెలిగినంత వరకు ఆంజనేయుడు సత్యవాక్పాలకుడై ఉన్నాడు; కనుకనే ఆంజనేయుడు మూర్తీభవించిన సత్యం. అఘటనా ఘటనత్వంచేత, ప్రజ్ఞా ధురీణత్వంచేత దుష్టుల్ని పరిమారుస్తూ, శిష్టుల్ని సంరక్షిస్తూ శివంకరమైన (మంగళకరమైన) అనేక కార్యాల్ని ఆంజనేయుడు చేశాడు. అందువల్ల మారుతి రూపు గట్టిన శివస్వరూపం. ఆంజనేయుని సమున్నతమైన విగ్రహాన్ని, దేహ పుష్టిని, మానసిక పుష్టిని కలగలుపుకొని కపిస్వరూపాన్ని ఈ హిందూ సమాజం ఆరాధిస్తున్నా అతనిది కళ్ళకు బరువైన సౌందర్యం. చెదరనీ బెదరనీ వినిశ్చల నయనాల్లో, హనువులాడకుండానే సుస్పష్టంగా సుమధురంగా భావవ్యక్తీకరణం చేసే ముఖంలో ఈ సౌందర్యం అత్యుగ్రంగా భాసిస్తుంది. శారీరక మానసిక బౌద్ధిక ఆత్మిక సౌశీల్యాల్ని మూటగట్టుకొనిన హనుమంతుడు సౌందర్యానికే సౌందర్యంవంటివాడు. ఆకారణాననే ఆ వాయునందనుడు సుందరుడు. ఈ విధంగా సత్యశివ సుందర స్వరూపుడైన ఆంజనేయుడు హిందూ సంస్కృతి పరిమళాలు వ్యాపించిన ప్రదేశాలలోని గుండె గుండెలో గుడిగట్టుకొని ఉన్నాడనడంలో అతిశయోక్తి లేదు కదా!

## ఆంజనేయుని బాల్యం

ప్రతివ్యక్తి పుట్టుకతో సామాన్యుడే కాని అసామాన్యుడు ధీమాన్యుడై శక్తి సంపన్నుడై ధర్మబద్ధమైన కర్మలు చేసి సమాజ శ్రేయస్సే పరమార్థంగా భావించిననాడు ఆ మహామహుణ్ని ఈ సమాజం పరమాత్మునిగా మార్చేస్తుంది; విగ్రహాల్ని కడుతుంది; మందిరాల్ని నిర్మిస్తుంది; నిత్య నైవేద్యాలు సమర్పిస్తుంది. ఆంజనేయుని విషయంలో సరిగ్గా ఇలాగే జరిగింది. అతని జన్మ విషయంలో కూడా అద్భుతాలనేకం చోటు చేసుకున్నాయి.

అరణ్యంలో ఆకులలాలు తింటూ గుహయే గృహంగా భావిస్తూ సాధు ప్రవృత్తితో జీవనం గడిపే అంజనా కేసరులకు ఆంజనేయుడు జన్మించాడు. అతడు వాయువంతటి మహాబలుడు ప్రళయరుద్ర తుల్యుడు. వాయువతణ్ని తన సొంత కొండుకుగా ప్రేమిస్తుండేవాడు. ఆ బల శౌర్యాల్ని చూసి జనం అతణ్ని రుద్రుని అంశలో పుట్టాడని అంటుండేవి. కొన్ని మహాకార్యాలు చేసినవారిని తత్పూర్వీకులతో పోల్చడం లేదా తత్తుల్యులంటుండడం సామాన్యంగా అంతటా జరుగుతున్న విషయమే.

బాల్యంలో ఆంజనేయుడు ఎంతచెట్టు మీదికైనా యెగిరి పండ్లందు కొని తినేవాడు. తండ్రి వైరాగ్యంతో వెళ్ళిపోగా కండ్లు కనిపించని తల్లి సేవచేస్తుండేవాడు. తల్లియెడల చిన్నప్పటినుండి అపారమైన భక్తి ఉండేది ఆంజనేయునికి. మునులు తపస్సుచేస్తూ నారాయణ నామస్మరణ చేస్తుంటే నారాయణుడెక్కడున్నాడో చూపించడని అడిగేవాడు. నారాయణుడు దైవం అంటుంటే ఆదైవాన్ని దర్శించాలనే తీవ్ర కుతూహలం ఆయన కుండేది. అందరినీ అడిగి జీవదేవ తత్త్వరహస్యాల్ని తెలుసుకుంటుండేవాడు, చిన్నతనంలోనే అతనికున్న జిజ్ఞాస అట్టిది. అప్పుడే శరీరాన్ని పెంచే,

శరీరాన్ని సంకోచించే విద్యను నేర్చుకున్నాడు. సామాన్యుల కతికష్టంగా సిద్ధించే కార్యఫలితాలు అతనికి అతిసులభంగా సిద్ధించేవి. అయితే మొత్తం ఆమహామహుని జీవితంలో తనకంటూ బ్రతికినట్లు గాక "పరోపకారార్థ మిదం శరీరమ్" అనే వాక్యానికి ఉదాహరణ ప్రాయంగా జీవించాడనడానికి అనేక నిదర్శనాలున్నాయి.

బాల్యంలో ఆంజనేయుడు ఉదయిస్తున్న సూర్యుణ్ని తినాలనుకొని ఆకాశానికెగిరాడు. క్షణంలో సూర్యమండల సమీపానికి చేరుకున్నాడు. ఇది గమనించిన ఇంద్రుడు వజ్రాయుధం అతనిపై ప్రయోగించాడు. అది వచ్చి హనువులకు (దవుడలకు) తగిలింది. (ఈ కారణాననే హనుమంతుడు అని పిలువ బడ్డాడు) ఆంజనేయుడు మూర్చపోయాడు; అతణ్ని వాయువు ఆదుకున్నాడు; బాలునిపై వజ్రాయుధం ప్రయోగించడం అనుచితమని వాయువు ఆగ్రహించాడు. తన కార్యాలు స్థంభించేట్లు చేశాడు. వాయు స్థంభనంతో ముల్లోకాలు గగ్గోలయ్యాయి. బ్రహ్మాది దేవతలు దిక్పాలకులు తదితరులు వచ్చారు. వాయువు ఆగ్రహానికి కారణం తెలుసుకున్నారు. ఆంజనేయునికి వైద్యం చేశారు. అతను కుదురుకొన్నాడు; అంతేకాదు అయాచితంగా ఆంజనేయునికి అనేకరకాల వరాలు లభించాయి. ఆంజనేయు నిది ప్రాణాపాయకరమైన మహా సాహస కృత్యం. ఫలితమేమో అమృత తుల్యమైపోయింది. ఆంజనేయుని యశస్సు దశదిశల వ్యాపించింది. చిరంజీ వత్వం సిద్ధించింది. వాయువూ అంజనా మహానందాన్ని పొందారు.

ఆంజనేయుడు సర్వశాస్త్రాల్ని, వేదాల్ని సూర్యుని దగ్గర ఆ యనం చేశాడు. సాహసాలు చేసేవారు, జిజ్ఞాస ఉన్నవారు. స సముద్రాల్ని దాటియైనా చదువు నేర్చుకొంటారు. పదునాల్గు భువనాల్లో ఎచ్చటికి వెళ్ళియైనా అధ్యయనం చేస్తారు. జ్ఞానాన్వేషణా పరులందరికి అలాంటి ఆంజనేయుడే ఆదర్శం మరి,

# మంత్రిగా హనుమంతుడు

మాయావి అనే రాక్షసుని కారణంగా కలిగిన అభిప్రాయ భేదాలవల్ల వాలి సుగ్రీవులు ఇద్దరి మధ్యన పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వైరం ఏర్పడింది. అందువల్ల సుగ్రీవుడు అడవుల పాలయ్యాడు. భార్యనూ రాజ్యాన్ని, సౌఖ్యాల్ని వదలుకొని కష్టాల్ని వరించాల్సి వచ్చింది. సుగ్రీవుడు అధికారాన్ని పోగొట్టుకొన్నా, సర్వస్వాన్ని వదలి రావాల్సి వచ్చినా, ఏంలేనివాడైనా అతణ్ని హనుమంతుడు వదలి పెట్టలేదు. బెల్లమున్నచోటనే ఈగలు ముసురుతుంటాయి. సంపద ఉన్నచోటనే బంధువులు మూగుతుంటారు. నీళ్ళున్నచోటుకే కప్పలు చేరుతుంటాయి. అయితే సాధువులు తాము నమ్మిన సిద్ధాంతాల ఆచరణకు సర్వసుఖాన్ని పరిత్యజిస్తారు. హనుమంతుడు అన్నీపోయినా సుగ్రీవునికి మంత్రిగానే కొనసాగాడు. అతనితోపాటు ఋష్యమూకంలో ఉన్నాడు. మును పేవో సుఖాలున్నాయని ఇప్పుడవియేవో పోయాయని యేక్షణంలో కూడా హనుమంతుడు అనుకోలేదు. ధీరులకు సమదర్శనులకు ద్వంద్వాలయెడల సమచిత్తత ఉంటుంది కదా! అందుకే అలాంటివారిని మార్గదర్శకులుగా చెప్పుకొంటుంటాం.

రావణుడు సీతాపహరణం చేశాక రామలక్ష్మణులు సీతాన్వేషణా తత్పరులై బయల్దేరి మార్గంలో జటాయువుకు దహన సంస్కారంచేసి, బంధుణ్ని కడతేర్చి, శబరివిందారగించి ఋష్యమూకం సమీపిస్తారు. వ్యధసుర్థాలైన వారితో హనుమంతుడు మాటాడుతాడు. హనుమంతుని సౌశీల్యం ఆమాటల్లో వ్యక్తం అవుతుంది. మారుతి యెంత గొప్పవాడో రాముడర్థం చేసుకుంటాడు. అంజనేయుని ఆలోచన, కార్య కౌశల్యం రాముడు వెంటనే తెలుసుకొంటాడు. సుగ్రీవునితో అగ్ని సాక్షిగా స్నేహం చేస్తాడు. ఒకరికొకరు రాజ్య సాధనలో సీతాన్వేషణలో తోడునీడగా ఉండా

లని ప్రతిజ్ఞలు చేస్తారు. అధార్మికమైన, అమానుషమైన దుష్టతత్వం మీదికి శిష్టతత్వం ఒక వ్యక్తిగా పోవడంకన్నా ఒక శక్తిగా యేర్పడిపోవాలి. సంఘబలమే ఆ శక్తి. అందుకే రామ సుగ్రీవులు తమమైత్రి వల్ల శక్తి సంపన్నులయ్యారు. ఈ ప్రజ్ఞ, ఈ బుద్ధి కుశలత్వం మంత్రిగా హనుమంతుడు నెరపిందే.

విశాలమైన ఈ హిందూ సమాజం మీదికి యెప్పుడూ దుష్టతత్వం దాడిచేస్తూనేఉంది. గుళ్ళను కూలుస్తుంది; మందిరాల్ని కాలుస్తుంది; హిందువుల పవిత్ర ఆరాధనా తత్వాల్ని అపహసిస్తోంది. మరి ఆ సందర్భంలో మనం ఏకాకులమని, శక్తి హీనులమని అనుకోక ఆంజనేయుడు చేయించిన ఈ రామ సుగ్రీవుల మైత్రిద్వారా ఒక స్ఫూర్తిని పొందాల్సిన అవసరం ఉంది. దానిని ఆదర్శంగా స్వీకరించి విభిన్న వృత్తుల కారణాన వివిధ వర్ణాలుగా పిలువబడుతోన్న హిందువులందరూ సమైక్యమై ఆదుష్టతత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది.

## రాముని సేవ రాష్ట్రసేవే

శ్రీరాముడు వాలిని వధించాడు. సుగ్రీవునికి రాజ్యమిచ్చాడు. చాలా కాలం అడవుల్లో ఉండి, కొండల్లో ఉండి అష్టకష్టాలనుభవించిన సుగ్రీవునికి రాజ్యభోగభాగ్యాలు కష్టాల్ని మరపించాయి. చివరికి ప్రతిజ్ఞనూ మరపించాయి. ఈ మధ్యకాలంలో ఆంజనేయుడు రాముని దగ్గరే ఉండి సేవలు చేస్తూ ఆయన మనస్సునూ, ధర్మవీరాన్ని, సమగ్ర జ్ఞానాన్ని, సర్వజ్ఞత్వాన్ని గ్రహించాడు. తానెదురు చూస్తున్న ఆ శ్రీమన్నారాయణుడే ఈ శ్రీరామచంద్రుడని నిశ్చయించుకున్నాడు. రాముని విరహంలో ఆంజనేయునికి ధర్మజాగరితం కొరకు ఓ మహా వ్యక్తి పడే పరితాపమే కనిపించింది. అందుకే రాముని సేవంటే రాష్ట్ర సేవగానే భావించాడు.

సుగ్రీవుణ్ని కర్తవ్య పథంవైపు మళ్ళించాల్సిన ఆవశ్యకతను లక్ష్మణుడు నొక్కి వక్కాణించి నప్పుడు వెంటనే సుగ్రీవునికి జ్ఞానోదయం కలిగించాడు. వానర సేనను శీఘ్రమే సమాయత్త పరిచాడు. రామకార్యం కొరకే వానర సైన్యాన్ని సంసిద్ధం చేశాడు. సుగ్రీవుడు సైన్యాన్ని నాల్గు దిక్కులకు వెళ్ళే యేర్పాటు చేశాడు. అందు కావాలనే దక్షిణం వైపు హనుమదాదుల్ని నియోగించడం జరిగింది. సైన్యం మూడు దిక్కులకు వెళ్ళిపోయింది. దక్షిణం దిక్కుకు వెళ్ళే హనుమంతుడు రాముని ముందు నిల్చున్నాడు. అతని ఇంగిత జ్ఞానానికి రాముడు సంతోషించాడు. సీత గుర్తులు చెప్పాడు. గుర్తుగా అంగుళీయకాన్ని ఇచ్చాడు. హనుమంతుడు జాంబవంతుడు మొదలైన వారిని కలిసి దక్షిణ సముద్రం వరకు సీతను అన్వేషించాడు. స్వయం ప్రభ, సంపాతి మాటల ఆధారంతో రావణుడు సీతను లంకలో దాచాడని అందరూ నిశ్చయించారు. ఆ సందర్భంలో సీతను చూడకుండా వెళ్ళడం ఎంత చెరుపో ఆంజనేయుని ఆలోచనలవల్ల తెలుస్తుంది.

సీతను చూడలేదు.........ఆమె ఎక్కడా లేదనే వార్త తీసుకొని పోవడం కన్నా మరణం మేలు. ఎందుకంటే ఆ వార్త విన్న రాముడిక ఉండడు; ఆ తర్వాత లక్ష్మణుడుండడు; ఈ వార్తను విని భరతుడు కూడా బతకడు. రాముని తల్లులు తదితరు లెవ్వరూ బతకరు. ప్రజలు రోదిస్తారు. రాజులేని కోసల అరాచకమై పోతుంది. ప్రజలు నశిస్తారు; అధర్మం తాండవిస్తుంది; కాబట్టి సీతాన్వేషణ అంటే ధర్మాన్వేషణమే.

ఇదీ ఆంజనేయుని ఆలోచనల్లోని అంతరార్థం. అందుకే ఆ మహాత్ముని సేవ వ్యక్తి సంబంధి కాదని సమాజ సంబంధి అని రాష్ట్ర సంబంధి అని చెప్పుకుంటున్నాం. రాష్ట్రహితం వ్యక్తిహితం అవిభాజ్యమైన అంశాలుగా భావించి ఆచరించి ఆదర్శం చూపించిన దైవం హనుమంతుడు.

## సాగర తరణం సంసార తరణమే

హనుమంతుడు సంసారికాడు, సన్యాసికాడు, స్వయంసేవకుడు. దేశహితంకోరి స్వయంగా సేవచేసేవాడు. సేవచేయడంలో కలిగే కష్టాల్ని తరించడానికి తనశక్తి యుక్తుల్ని ఉపయోగించేవాడు. ఆయనకేమో సంసారంలేదు. ప్రపంచమే సంసారంగా భావించే విశాల దృక్పథమున్న వానికి సంసారంతో పనేమి! తనదైన చిన్న సంసారాన్ని తరించడానికే సామాన్యుడు ఆపసోపాలు పడుతుంటాడు. అందుకే సంసారాన్ని సాగరంతో పోలుస్తుంటాడు. అయ్యో! ఎలా తరించేది అని వేదన చెందు తుంటాడు. వేదన చెందుతూ కూర్చోవాల్సిన అవసరంలేదు-లంఘించడమే అంటున్నాడు ఆంజనేయుడు.

"లంకలో సీతమ్మవారున్నది, ఇది నిశ్చయం, కాని సముద్రాన్ని దాటి లంకకు చేరేదెవరు." జాంబవంతుడు మొదలైనవారు చాలా కాలం చర్చించారు. తమ తమ బలాల్ని చెప్పుకున్నారు. తమకు సాధ్యంకాదని ఒప్పుకున్నారు. ఆంజనేయుడుండగా మన కుప్పిగంతులెందుకని అను కున్నారు. జాంబవంతుడు హనుమంతుని బాల్యాన్ని జ్ఞాపకం చేశాడు. సాహసాల్ని గుర్తుచేశాడు. సాగర లంఘనానికి నీకు నీవేసాటి అన్నాడు. ఇంకేం ఆంజనేయుడు ఆకసానికెగిరాడు; యంత్రాలు తంత్రాలు మంత్రాలేం లేవు; నీళ్ళల్లో ఈదినట్లే గాలిలో దూసుకు పోతున్నాడు. పాపం మారుతికి మజిలీ కల్పించి విశ్రాంతి తీసుకునేట్టు చేయాలని సముద్రంలో మైనా పర్వతంపైకి వచ్చేట్టు చేశారు దేవతలు. మంచి పనికి సామాన్యులే సహక స్తుంటే మహాత్ములు సహకరించడంలో ఆశ్చర్యం లేదుకదా! అయితె సామీరి మైనాకం తనకాటంకం కలిగిస్తుందనుకున్నాడు. ఒక్క పోటు పొడిచాడు. విశ్రాంతి తీసుకొని బయల్దేర వలసిందని మైనాకుడన్నాడు. హనుమంతుడు కార్యసాధకునికి విశ్రాంతి వలదంటూనే పరుగెత్తాడు.

ఆంజనేయుడక్కడ నిలిచి ఫలాలు తిని, రసాలు త్రాగి, విశ్రాంతి తీసు కొని పోతే బాగుండేదని మనకనిపిస్తుంది. కాని ఆంజనేయుడు కార్యకర్త. అతని ముందొకపనిఉంది, ఆ పనికానిది అతడు ఏ సుఖాలకు లొంగడు. ఏ పొగడ్తలకు పొంగడు. మరి అలాంటివాళ్ళేకదా అభ్యుదయాల్ని సాధించేది! ఆదర్శమూర్తులుగా నిలబడేది!

అంబరంలో ఆంజనేయుడు అలా పోతుంటే అతనిశక్తి పరీక్షకు పెట్టబడింది. సురస ఆకాశమంత నోరుతెరిచింది. 'నానోట్లోకిరా' అంది. ఆంజనేయుడు తన శరీరాన్ని ఇంకా ఇంకా పెంచాడు. సురస తన నోటిని ఇంకా ఇంకా తెరిచింది. ఆంజనేయుడు మరీ పెంచాడు. సురసకూడా ఊరుకో లేదు. అతడు హఠాత్తుగా సూక్ష్మ శరీరుడైపోయాడు. సురస నోటిలోకి వెళ్ళి వెంటనే వెలుపలికి దుమికాడు. 'తల్లీ! నీ నోట్లోకి వెళ్ళి వచ్చాను, నాకిక దారి ఇవ్వు' అన్నాడు. సురస ఆనందంతో అభినందిస్తూ ఆశీస్సు లిస్తూ అదృశ్యమై పోయింది. కార్యార్థియైన వాడు కేవలం శక్తిమీదనే కాక యుక్తిమీద కూడా ఆధార పడాల్సి ఉంటుందనియేనాడో మారుతిచేసి చూపించాడు. శక్తికి యుక్తి తోడైతే జయాన్ని పొందనిదెవ్వరు!

సాగిపోతూన్న సామీరిని ఛాయా గ్రాహిణియైన సింహిక ఆపేసింది. ఆశ్చర్యపోయాడాంజనేయుడు. సముద్రంపైపు తేరిపారజూశాడు; ఇనుమును ఆయస్కాంతంలాగేసినట్టు ఆకాశంలో వెళ్ళేవారి నీడను ఆధారంగా చేసుకొని సింహికలాగేస్తుంది. అది నీటిలో నల్లగా చాలా వెడల్పుగా ఉంది. హనుమంతుడు వెంటనే తనశరీరాన్ని పెంచాడు, సింహిక తననోరు వెడల్పుచేసింది. ఆ తెరిచిన విశాలమైన నోటిగుండా ఉదరంలోని ఆయువు పట్టులైన అవయవాలన్నీ కనిపిస్తున్నాయి. ఆంజనేయుడు సూక్ష్మశరీర ధారియై అంతయెత్తునుండి పిడుగులా ఆ నోటిలో పడి అయువు పట్టులైన

అవయవాలన్నీ ఛేదించి చివాలున పైకెగిరిపోయాడు. ఇక్కడ కేవలం యుక్తేకాక శక్తి కూడా పనిచేసింది. రాక్షసి సింహిక చేపలకు విందయ్యింది. దుష్టశక్తి శిష్టశక్తి ముందు ఎప్పుడైనా పరాభూతమవుతుందనడానికి ఇతిహాసంలో మరో సన్నివేశం నిలిచిపోయింది.

సాగర తరణం జరిగింది. కనుల పండువుగా లంక కనిపించింది. అందచందాలకు ఆకర్షణలకు ఆలవాలమైన లంకను అలాతేరిపారజూశాడు ఆంజనేయుడు. అంత స్వచ్ఛతలో ఎంత కల్మషం .... చంద్రునిలో మచ్చలా - శరీరంలో పుండులా! ఆంజనేయుణ్ని లంకిణి ఆపేసింది; పిడిగుద్దులు తిన్నది; లంకకు చేటు వచ్చిందన్నది; దండం పెట్టింది; దారి ఇచ్చింది; కంటకావృతమైన మార్గాలలో సైతం దైవ దుర్లభులైన కార్యకర్తలు పయనిస్తుంటే ఆ పథం నిష్కంటకం కాకేమవుతుంది!

## చూచి రమ్మంటే !

విశాలమైన ఆ శ్రీలంకలో జానకి ఎక్కడుందో కనుగొనే దెలా సౌందర్య సౌశీల్య సంశోభితమైన హృదయంతో ఆంజనేయుడు గోడలూ మేడలూ - వాడలూ అన్నీ చూశాడు. దేవి కనిపించలేదుగాని శృంగార రసాధి దేవతలెందరో కనిపించారు. అర్ధనగ్న - నగ్న దృశ్యాలెన్నో కనిపించాయి. రామ రామ అంటూ రామ కొరకు వెతికే మారుతికి ఈ దృశ్యాలేవీ చిత్తవైకల్యం కలిగించలేదు. మనస్సు స్థిరంగా ఉంటే బుద్ధి ధర్మబద్ధమై ఉంటే, ఆత్మ పరమార్థచింతనా తత్పరమై ఉంటే, కోరికల్ని రెచ్చగొట్టే దృశ్యాలు గాని, క్షుద్రభావ ప్రేరితాలైన ఆకర్షణలు గాని, దుర్బీజ దుర్గంధ వికీర్ణిత విషవృక్షాలుగాని కించిత్తయినా కదలించలేవు. ఉడత ఊపులకు కొండలు కదిలితే ఇంకేమన్నా ఉందా! వెలిసే రంగుబట్ట వెలియకుండా ఉన్నదాన్నిచూసి వెక్కిరించి వెక్కిరించి వెనక్కుపోతుంది.

ఎన్ని దృశ్యాలో మారుతి మనోపథం వెనక్కు పోతున్నాయి. మారుతి ధర్మపథాన ముందంజ వేస్తూనే ఉన్నాడు. నీ గమ్యం చేరేంతవరకు నీవు నడుస్తూనే ఉండు. ఇదీ ఆంజనేయుని ఆదర్శం.

దివ్యతల్పంపైన ఓ దివ్యసుందరి. దేవకాంతుల్ని వెదజల్లే దేహం. అంతవరకు అంత సుందరాంగిని ఆంజనేయుడా లంకలో చూడలేదు. కంటిన్ కంటిని దేవినని యెగిరి గంతేశాడు. ఆ శయ్యపైననే సమున్నతా కార దేహం గలవాణ్ని చూసేవరకు ఆంజనేయుడు తన కోతి మనస్సు యొక్క అల్ప సంతోషానికి చింతించాడు, అక్కడొక్క క్షణం కూడా ఆగలేదు. ఇక చూడక మిగిలిఉన్న అశోకవనానకి వచ్చేశాడు తన గమ్యం చేరాలన్న ఆతృతతో ఉన్నవారు కుడి యెడమలాంటి భ్రమ ప్రమాదాల్ని పొందడం సహజం; కాని ఆ భ్రాంతిలో ఆ మోహంలో అజ్ఞానంలో ఆ మాయలో అలాగే కొట్టుక పోరాదనేది ఆంజనేయుడు అందించే సందేశం. మన మహర్షులు, మన సన్యాసులు, మన ఆచార్యులు, మన సాధూ సంతులు మనకందించిన ఆదర్శం.

ముళ్ళ పొదల్లో మల్లె పువ్వు. అశోకవనంలో శోక దేవతలా సీత. ట్టూ రాక్షస స్త్రీలు, రావణున్ని వరించమని అంటున్నవారు. వరించ ంటే కొరుక్కుతింటా మంటున్నవారు. రాక్షసుల మాటలతో విసిగి సారిన జానకి వారి మధ్యనుండి కదలింది. శింశుపావృక్షం క్రిందికి వచ్చింది. రావణుడు వచ్చాడు. తనకోరిక తెలిపాడు. సీత అతణ్ని హేతుబద్ధంగా తిరస్కరించింది. అధార్మికులకు అంతం తప్పదంది. రావణుడు హెచ్చరించి కోపంతో వెళ్ళి పోయాడు. సీత చింతించింది; చావాలనుకుంది.

ఆ సమయంలో అంజనేయుడు రామ లక్ష్మణుల విజయాన్ని కోరే పలుకులతో సీతను సమీపించి ప్రణామంచేసి పరిచయం చేసుకున్నాడు. సీత తనను నమ్మడానికి హనుమంతుడంత వరకు జరిగిన సీతా రాముల గాథనంతా వివరించాడు, - అంగుళీయకాన్ని ఇచ్చాడు. సీత పరవశించి పోయింది. అంజనేయుణ్ని ప్రశంసించింది. రాముణ్ని గురించి అనేక విషయాలడిగి తెలుసుకుంది. రావణునికి బుద్ధిచెప్పి తనను తీసుకొని వెళ్ళమని చెప్పమంది. "సూర్యోదయం కాకపూర్వమే నేను మిమ్మ రాముని దగ్గరకు తీసుకొని వెడతాను" అన్నాడు హనుమంతుడు. "నీవంత వాడవేకాని ఈ చర్యను ప్రజలు మెచ్చరు" అన్నది సీత. సీత హృదయోప శమనం కొరకు ఆంజనేయుడలా అన్నాడుకాని ఏంచేయాలో అతనికి తెలువకకాదు. అందుకే సీత ఇచ్చిన చూడామణిని తీసుకొని బయల్దేరాడు.

అంతదూరం వచ్చి ఊరకే వెళ్ళిపోవడం మంచిది కాదనుకున్నాడు. లంకానగర రహస్యాలు తెలుసుకోవాలి. భవిష్యత్తులో తమమార్గం సుగమ మవుతుంది. అందుకే సీత అనుమతితో అశోకవనాన్ని నాశనం చేశాడు. ఎదిరించిన వారినందరిని చంపాడు. రావణుడు పేరు మోసిన యోధాన యోధులను పంపాడు. హనుమంతుడు వారినందరిని చంపాడు. రావణుని కుమారుడైన అక్షయుణ్నికూడా సంహరించాడు. చివరికి ఇంద్రజిత్తు ప్రయోగించిన బ్రహ్మాస్త్రానికి కట్టుబడ్డాడు. బ్రహ్మాస్త్రానికి కట్టుబడ్డవారిని అలానే తీసుకువెళ్లాలి. కాని రాక్షసులు హనుమంతుని తాళ్ళతో బంధించారు. బ్రహ్మాస్త్ర బంధితుడైన వ్యక్తిని మరొకదానితో బంధిస్తే బ్రహ్మాస్త్రశక్తి నశిస్తుంది. అంజనేయుని విషయంలో సరిగ్గా అలాగే జరిగింది. అప్పుడు తప్పించుకొని వెళ్ళిపోయే శక్తి ఉండికూడా హనుమంతుడు రావణుని సభా భవనం చూడాలని ఊరుకున్నాడు. సభా భవనంలో తాను రామ దూతనని ప్రకటించుకున్నాడు. రామునిశక్తి సామర్థ్యాల్ని వివరించి రాజు సామాజిక

న్యాయాన్ని మీరి ప్రవర్తించరాదన్నాడు. రావణునికి అంతిమ కాలం సమీపించిందన్నాడు. రాజుకు స్ఫార ప్రరూపం, రాజశీవి, దైవభక్తియెంత ఉన్నా పరధనాపహరణం, పరదారాపహరణం అనే పాపకార్యాలు అతణ్ని పట్టి కుడుపుతాయని ధ్వనించేట్టు ఆంజనేయుడన్నాడు. రావణుడు తనకు కోతినీతులు చెప్పడమేంటి అని ఆగ్రహోదగ్రుడయ్యాడు. ఆంజనేయుణ్ని చంపండని ఆదేశాలు జారీ చేశాడు. కాని దూతను చంపడం న్యాయం కాదని, కబురు చెప్పడానికైనా అతణ్ని విడిచి పెట్టాలని విభీషణుడన్నప్పుడు తోకకు బట్టలు చుట్టించి నిప్పు పెట్టించి విడిపించాడు. ఆంజనేయుడాలోచించాడు. ఆ తోక చిచ్చుతో లంకకే చిచ్చుపెట్టాడు. లంక తగలబడుతుంటే సీతాదేవిదగ్గరికి వెళ్ళి సెలవు తీసుకొని బయల్దేరి తోక చిచ్చునార్పి, సముద్రం దాటి ఇవతలి ఒడ్డుకు చేరుకున్నాడు.

మహాశక్తి సంపన్నుడైన రావణుని ఆనూపానులన్నీ ఆంజనేయుడు తెలుసుకున్నాడు. తప్పులు చేసేవారు దొంగలుగా వస్తారు - దొంగలుగా వెడతారు. కానీ నీతి నిజాయితీల వెంబడి నడిచేవారు చాటుమాటు వ్యవహారాలు సాగించరు. రామ దూతగా మారుతి వ్యవహరించిన తీరు భవిష్యత్ సమాజానికి ఆదర్శనీయమయింది. అలా వచ్చి సీతను కలిసి ఆంజనేయుడు గప్‌చుప్‌గా వెళ్ళకపోవడమనే ఈ సంఘటనవల్ల ధర్మరక్షకులు నిర్భీకంగా ముందంజ వేయాల్సిందే అనే సందేశం అందుతోంది. అంతేకాకుండా దుష్టశక్తి రహస్యాల్ని కనుగొని కాని కాలెత్తరాదని తెలుస్తోంది. మరొకమర్మముంది. రావణుని సైన్యంలో ఎవరెవరెంతెంత బలం గలవారో అంచనా వేయాల్సిన అవసరం ఉంది. రామదూతయే ఇంత వాడైతే ఆరాముడెంతటి వాడో అనే ఒక భావన లంకా జనంలో కలిగించి, రాముడూ రాముని సైన్యమంటేనే ఉలిక్కిపడే ఒకానొక మానసిక స్థితిని అక్కడ నిర్మాణం చేయాల్సిన అవసరముంది. ఒక వ్యక్తియొక్క భౌతికబలం ఎంత గొప్పదయినా

మానసికంగా అతడు నిర్వీర్యుడయ్యాడంటే ప్రత్యర్థి విజయం పొందడం తథ్యం, సరిగ్గా అలాంటి వాతావరణమే నిర్మాణం చేసి మరీ అక్కణ్నుంచి కదలాడు ఆంజనేయుడు.

## చూడామణి సమర్పణం

సముద్ర తీరంలో తనకొరకు ఎదురు చూస్తున్న వానరులకు హనుమంతుడు శుభవార్త చెప్పాడు. వానరులానందం పట్టలేక పోయారు. శరవేగంతో వచ్చి సుగ్రీవుని మధువనంలోని పండ్లనూ, రసాల్ని, మధువుల్ని తిన్నంత తిని, తాగినంత తాగి, పాడు చేసినంత పాడు చేశారు. అయితే ఈ ఉత్సాహ కృత్యానికి ఆంజనేయుని అనుమతి లభించాకనే అలా చేశారు. వార్త కన్నా ముందుగా వీళ్ళ ఉత్సాహం సుగ్రీవునికి చేరింది. సుగ్రీవునికి అంతా అర్థమైపోయింది. రామునితో ఇది కార్యసాఫల్య సూచకం అన్నాడు. ఒక శుభవార్త హఠాత్తుగా అందించకుండా చేసిన మహా కవియొక్క మానవాంతఃకరణ దర్శన పరిజ్ఞానమే యిది యైనా ఆంజనేయుని అనుమతి ద్వారానే అందుకందరూ పూనుకొనేట్టు రచన చేయడం గమనించాల్సిన విషయం.

ఆంజనేయుడు రామచంద్రుణ్ని దర్శించాడు. "దేవిని దర్శించాను" అన్నాడు. ఆ తర్వాతనే సీత చూడామణి ఇచ్చాడు. సీత చెప్పిన విషయాలన్నీ చెప్పాడు. తాను ఆనాడు సీతాదేవి కనిపించకుంటే లంకను పెరికి తెస్తానన్న దానికి, లేదా రావణున్నే పట్టి తెస్తానన్నదానికి ఏంతీసిపోదనేది సర్వజన విదితమైపోయింది. రాముడాంజనేయుణ్ని దైవంగానే భావించాడు. ఈ భావనలో జీవేశ్వరుల అద్వైత తత్వాన్ని, హరిహరుల అద్వైతతత్వాన్ని ధ్వనింప జేసే ఛాయలున్నాయి. ఈ సందర్భంలో గృహస్థుగా ఉండి లోక

సేవ చేసిన వారిలో అగ్రగణ్యులుగా రామచంద్రుణ్ణి, బ్రహ్మచారిగా ఉండి, ధర్మరక్షణ చేసినవారిలో అగ్రగణ్యులుగా ఆంజనేయుణ్ణి పేర్కొనవచ్చు.

సీత జాడ తెలిసింది. చూడామణి ద్వారా సంతాపం తీరింది; రాముడు కర్తవ్యోన్ముఖుడయ్యాడు. సుగ్రీవుని ఆజ్ఞ వెల్వడింది. వానర సైన్యం దక్షిణాభిముఖంగా నడిచింది.

## వారధి ధర్మవారధే

సీత అనే ధర్మం రావణునిచే అపహరింపబడింది. ధర్మ రక్షకుడైన రాముడు బయల్దేరాడు. సముద్రాన్ని ఆంజనేయుడు అవలీలగా దాటగలిగాడుగాని అందరూ దాటగలరా! అందుకే ఆలోచించి సముద్రం మీద వారధి నిర్మాణం సంకల్పించారు. ధర్మ రక్షణకు ఏర్పడ్డ ఈ వారధి ధర్మ వారధే. ఈ నిర్మాణానికి మహా పర్వతాలు తెచ్చినవారున్నారు. పిడికెడు మట్టిని పోసినవారున్నారు. ఆ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం వహించారు. ఇది నా పని అని అందరనుకున్నారు. అదీ పనిలో తాదాత్మ్యం చెందడం అంటే. పశుపక్ష్యాదులు కూడా ఆ ధర్మ కార్యానికి సహకరించాయి; ఉడతవంటి అల్పప్రాణి తనకు తోచినంతచేసింది.

ఈనాడు హిందూ సంస్కృతిని నాశనం చేయాలని విదేశీ ఇజాల విషాన్ని పుచ్చుకొన్న కొన్ని రాజకీయపార్టీలు, కొన్ని విదేశీయ మతాలు కంకణం కట్టుకొని ప్రచారం చేస్తున్నాయి. ఆ రాజకీయ వాదుల వత్తాసు పలికే పత్రికలు భారతీయ సంస్కృతిని వక్రీకరిస్తూ రచనలు చేస్తుంటే, ఆ రాజకీయవాదులు పోషించే గూండాలు, రౌడీలు అయిన ఉగ్రవాదులు కొందరు గుళ్ళను దోస్తున్నారు. పెళ్ళివంటి పవిత్ర బంధాల్ని అపహసిస్తున్నారు. ధర్మవేత్తలైన వారిపై దాడులు చేస్తున్నారు. ఇక విదేశీ

మతాలవారు అర్థంచూపి, ఆకర్షణచూపి, మందులిచ్చి, మాకులిచ్చి హిందూ దేవుళ్ళను నీచంగా తిట్టి మతాంతరీకరణలు చేస్తున్నారు. మనకు స్వాతంత్ర్యం రాకముందు ఇవన్నీ జరిగాయంటే అర్థం ఉందేమోకాని- ఈనాడు ఇంకా ఈ విదేశీ ఇజాల పార్టీ పెత్తందారుల పదఘట్టనల క్రింద, విదేశీ మత దురహంకారుల కుటిల కౌగిర్యాలింగనాల్లో హిందూ సంస్కృతి గిజగిజ కొట్టుకోవడం శోచనీయమైన విషయం. అందుకే ఆనాడు ధర్మ సేతువు నిర్మాణంలో తోడ్పడ్డ ఆంజనేయునిలా అందరూ ముందంజ వేయాల్సిందే! ఉడతాభక్తియైనా ప్రదర్శించి మన ధర్మాన్ని మన సంస్కృతిని రక్షించు కోవాల్సిందే. జాతీయతాశక్తుల జాగరణలో ఆనాటి అంజనేయుణ్ని అందరూ ఆదర్శంగా స్వీకరిస్తే కానిదంటూ ఏముంటుంది!

ఆనాడు వారధి నిర్మాణంలో అందరికన్నా ఆంజనేయునిదే పైచేయి; శక్తియెంతో శ్రమ అంత, శక్తి దాచుకుంటే ఫలితం అంతంత మాత్రమే! అందుకే ఈ విషయంలో ఆంజనేయుడే ఆదర్శం అనడం.

## ప్రాణాలు పోవడం-ప్రాణాలు పోయడం

రావణుడు సతుల హితుల మాటల్ని పెడచెవిని పెట్టి రామునితో యుద్ధానికే దిగాడు. మహావీరుల నెందరినో పంపాడు. అందరూ చనిపోయారు. ఆ భీకర సంగ్రామం ఎందరినో బలిగొన్నది. ఇంద్రజిత్తుతో లక్ష్మణుడ పోరాడి మూర్ఛపోయాడు. అది మూర్ఛ అనేకన్నా చావే అనాలి. తెల్లవా వరకు సంజీవని మందు పోయకుంటే అది నిజంగా లక్ష్మణునికి చావే; హనుమంతుడు, కాపలా ఉన్న రాకాసి మూకలతో పోరి పొలియజేసి సంజీవని పర్వతాన్నే యెత్తుకొచ్చాడు. లక్ష్మణున్ని బ్రతికించాడు. దానాల్లో ప్రాణదానం అన్నిటికన్నా ఉత్తమమైంది; అదీ ఆంజనేయుడు చేసింది.

లక్ష్మణుని విషయంలో మరోసారి ఈ విధంగానే జరిగింది. ఈ పర్యాయం సంజీవనికి పోతుంటే రావణుడనేక మాయల్ని కల్పించాడు. ఆంజనేయుణ్ని యేమాయ యేంజేస్తుంది. మాయాముని వేషంవేసిన కాలనేమి అనే రాక్షసుణ్ని సంహరించాడు. మాల్యవంతుణ్ని పరాజితుణ్నిచేశాడు. సంజీవని కొండనే తెచ్చాడు. లక్ష్మణునికి ప్రాణదానం చేశాడు.

ఒకవైపు సంగ్రామం..........మరోవైపు స్వపక్ష రక్షణ; అవును మరి! ధర్మరక్షణలో ఈ రెండు చూపులు లేకుంటే ఫలితం వచ్చినా ప్రయోజనం శూన్యం.

## అధర్మానికి అపజయం

మానవజాతి మరీ పలచగా ఉన్నప్పుడు నియమాలు నిబంధనల విషయంలో అంతగా పట్టింపు ఉండింది కాదు. కాని జనం పెరిగినా కొద్ది సామాజిక శాసనాల ఆవశ్యకత ఏర్పడింది. అవే స్మృతులని పిలువబడ్డాయి. ఇవి ఆనాటి హిందూ జీవన పద్ధతిని శాసించాయి. ఈనాడు అజాతీయ కుజాతీయ విజాతీయ సిద్ధాంతాల్ని నమ్మిన కుహనా రాజకీయ వాదులు కొందరు, ఈ స్మృతుల మీద దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ మూర్ఖులు తమ కడుపుల్లోని పైత్యాన్ని మనసుల్లోని వికారాన్ని రామాయణానికికూడా పూసి రావణాసురునికి జై అంటున్నారు. పురుషోత్తములుగా మానవులు తీర్చిదిద్దబడడం వీరికి ఇష్టంలేదు. పరధనాపహరణం, పరదారాపహరణం అంటే వీరికి మక్కువ ఎక్కువ. అందుకే వీరికి రావణ పక్షపాతం; తమచేతికంటిన కంపును గుర్తించ లేక వాతావరణమంతా వాసన అని మొత్తుకొనే ఈ ఛాందస భౌతిక రాజకీయ వాదులకు భారతీయమైనది యేదీ మంచిదికాదు - అందుకే అధర్మానికి జై అంటున్నారు.

కాని ఆనాటి అధార్మికుడైన రావణునికి పట్టిన గతేమిటి. సర్వ దిశల్నీ శాసించి, భోగభాగ్యాల్ని అనుభవించి, తనవారిచేత పరాయి వారిచేత ఛీఛీ అనిపించుకొని, చివరికి శ్రీరాముని ధర్మకోదండ వినిర్ముక్త శరపరం పరకు తనతలల్ని సమర్పించాల్సి వచ్చింది. అది రావణుని మరణంకాదు! ఎప్పుడైనా జరిగే అధార్మికుల మరణం! అధార్మిక శక్తుల అపజయం! ఆ ధర్మవిజయంలో ఆంజనేయుని పాత్ర అద్వితీయం - అద్భుతం. అదీ పరాక్రమ ప్రదర్శనం. అదీ దానవతా శక్తులపై మానవతా శక్తులు సాధిం చిన అమోఘ విజయం.

## ఆశక్తికి విలువెంత !

శ్రీరామ చంద్రుని విజయాన్ని అయోధ్యకు చేరవేసింది, భరతునికీ తల్లులకూ చెప్పింది మొట్టమొదట హనుమంతుడే; పట్టాభిషేకపు ఏర్పాట్లు చేసి అందరితో పాటు సీతారాముల ఆగమనం కొరకు ఎదురు చూశాడు. పుష్పకం వచ్చింది. అందరి ఆనందంలో ఆంజనేయుడు పాలు పంచు కొన్నాడు. పట్టాభిషేకం - విజయోత్సవం రెండూ ఏకకాలంలో జరిపించ బడ్డాయి. ఆ ఉత్సవంలో విజయసాధనకు కారకులైన అంగద సుగ్రీవాది వానరవీరు లెందరో బహూకరింప బడ్డారు.

ఆంజనేయుని శక్తికీ - భక్తికీ విలువయెంత! రాముడానందంతో తన మెడలోని హారం తీసి హనుమ మెడలో వేశాడు. హనుమంతుడా హారంలోని మణుల్ని కొరికి కొరికి చూశాడు. అన్నీ పారబోశాడ రాముడంతరార్థాన్ని అర్థం చేసుకుంటూనే ఉన్నాడు. సభాసదులు కొంద అవమానంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

“ఇది నాకార్యం, నా స్వామి కార్యం, ఇదినాధర్మం. ఇది నాకర్మం. నాహృదయంలో నాస్వామి ఉన్నారు, హారంలో నాస్వామి

లేదే!" తన హృదయం విప్పి చెప్పాడు ఆంజనేయుడు. రామచంద్రుడు లేచి అంజనేయుణ్ని ఆలింగనం చేసుకొని పులకిత గాత్రుడయ్యాడు.

"నేనే నాదేశం - నాదేశమే నేను" అనే భావన ఆంజనేయుని మాటల్లో వ్యక్తమవుతోంది. నాదేశం వేరు నేను వేరుకాను. అనే ఆదర్శం అంజనేయునిది.

తన దేశానికి తను ఏమోచేశానని. తన జాతికి తను ఏమో చేశానని, ప్రశంసల్ని కోరడం, సన్మానాల్ని ఆశించడం తగనికార్యం. ఫలాపేక్షలేని సేవే సేవ. నిష్కామ కర్మేకర్మ. అంజనేయుడాచరించిందదే! అనుసరించమంటున్నదదే! దానికి మూల్యం కట్టడం - ఆ సేవను, ఆశక్తిని, ఆ భక్తిని అవమానించడం! అహంకారమనే అందలం ఎక్కించడం.

## భక్తి పరాకాష్ఠ

రాముడు - ధర్మస్వరూపుడు; ప్రజానురంజక పరిపాలకుడు; ప్రజా సంక్షేమం నిమిత్తం అదియిదన నేలా జానకినైనా పరిత్యజిస్తానని అన్నవాడు. తన దేశంలోని ఒక సామాన్యుని మాటనైనా తృణీకరించని ధర్మప్రభువు రాముడు. ఆ కారణాననే సీతను పరిత్యజించాడు. రాముని పరిపాలనలో చాలాకాలం తోడునీడగా ఉన్నాడు అంజనేయుడు. ప్రజాహృదయ మర్మవేదియై వ్యవహరించాడు. సీతా పరిత్యాగ ఘట్టంలో ఆంజనేయుని హృదయం ఎవరికీ కనిపించదు. ఆకనిపించకపోవడంలో ఎన్ని అంతరార్థాలున్నాయో! ఎవరెన్ని అంతరార్థాలు లాగినా ఆంజనేయునిది ధర్మదృష్టి - అప్పటికే రామభక్తితో నిండా మునిగిపోయి ఉన్నాడు. ఈ భక్తియొక్క పరాకాష్ఠ పట్టాభిషేకానంతరం రామ గాథలో వెల్లడయ్యింది.

వాల్మీకి ఆశ్రమంలో సీతకు లవ కుశులు జన్మించారు; పెరిగారు; విద్యాబుద్ధులు నేర్చారు. పన్నెండేళ్ళ వారయ్యారు. అప్పుడు రాముడు అశ్వమేధయాగం చేశాడు. హిందూ దేశంలో సార్వభౌముని పరిపాలనకు ప్రజామోదం ఉందాలేదా అని తెలుసుకోడానికి అశ్వమేధ యాగాలు నిర్వహింపబడేవి. ఎవరైనా అతని పరిపాలనను చక్రవర్తిత్వాన్ని అంగీకరించకుంటే అశ్వాన్ని పట్టుకోవాలి; ప్రజాబలాన్ని అంగబలాన్ని సమీకరించుకొని చక్రవర్తిని యెదిరించి ఓడించి అతనికన్నా ఉత్తమ పరిపాలన చేయాలి. ఒకేరాజు సుదీర్ఘ కాలంపాటు పరిపాలన కొనసాగించే సమయంలో తప్పనిసరిగా ఈ అశ్వమేధం చేయాల్సి ఉండేది. ఇది ఈనాటి ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరండం) వంటిది.

ఇంత విశిష్ట ప్రయోజనాన్ని ఆశించి విడువబడ్డ అశ్వాన్ని లవకుశులు పట్టుకున్నారు. వచ్చిన రాముని సోదరులందరూ మన్నుకరిచారు. లవకుశులు వాల్మీకి మునీంద్రులచేత అంతగా తీర్చి దిద్దబడ్డారు మరి. అశ్వాన్ని విడిపించడానికి ఆంజనేయుడు కూడా వచ్చాడు; కాని అతనికి వారిలో సీతారాములు కనిపించారు. రామ నామం విన్నంతనే అన్నీ మరచిపోయి, రామభక్తిలో పరవశుడై పోయాడు. ఆంజనేయునికి రామభక్తిలో అంతటి పరాకాష్ఠ స్థితివచ్చేసింది. లేకపోతే రాముని యజ్ఞాశ్వాన్ని విడిపించడానికి మహోత్సాహంతో వచ్చిన ఆంజనేయుడు ఆ బాలుర ముందు బాలకుడై పోవడమంటే అంతా రామ మయంగా కనిపించే ఒకానొక మానసిక స్థితిలోకి హనుమంతుడు వచ్చాడన్న మాట.

## భక్తా - శక్తా !

ఆంజనేయుని ఆర్తత్రాణ పరాయణత్వాన్ని ప్రదర్శించే ఒక కథ ఉంది, చిరంజీవి యైన మారుతి లౌకికమైన ఈ వ్యవహారాలన్నిటికి

దూరంగా ఉండాలనుకున్నాడు. అందుకే అరణ్యంలో తల్లితో ఉంటూ రామనామ గానం చేసుకుంటూ కాలం గడుపుతున్నాడు. విశ్వామిత్రుడు తాను యయాతిచే అవమానాన్ని పొందానని అతనిపై ప్రతీకారం తీర్చుకో వాలని రామచంద్రుణ్ని నియోగించాడు. నారదోపదేశం ప్రకారం ఆ రాజు అంజనాదేవి శరణుజొచ్చాడు. ఆమె అభయహస్త మిచ్చింది తన కొడుకును కూడా ఒప్పించింది. ఆంజనేయునికి ఆ తర్వాత తెలిసింది "తన ప్రత్యర్థి రామచంద్రుడని." మొదట కొంత చింతించినా శరణాగత రక్షణం పరమ ధర్మమని భావించాడు. శ్రీరాముడు వచ్చి యయాతిని విడువుమన్నాడు. ఆంజనేయుడార్తత్రాణ ధర్మాన్ని గూర్చి వక్కాణించాడు. శ్రీరాముడు ఆంజనేయు నోడించి యయాతిని తీసుకొని వెళ్ళి విశ్వామిత్రునికి అప్ప గించాలను కున్నాడు. యుద్ధం ప్రారంభమయింది. ఆంజనేయుడు ''రామ రామ" అంటూనే నిలబడ్డాడు. శ్రీరాముడు అనేక శక్తి బాణాల్ని ప్రయో గించాడు. కాని ఆంజనేయుని భక్తి ముందు ఆ బాణాలేవీ పనిచేయలేదు; ఆంజనేయుని భక్తి నుండి వెల్వడే శక్తి శ్రీరాముని దివ్యశరాల్ని నిరోధిం చడమే కాక వాటిని వ్యర్థం చేసింది. విశ్వమంతా కల్లోలిత వాతావరణ మేర్పడింది. చివరకు రాముని శక్తికన్నా రామభక్తియే ఉత్తమోత్తమమని తేలిపోయింది. శక్తిగల వారిలో ఆంజనేయునిదే అగ్రస్థానం. భక్తిపరుల్లో అతనిదే ప్రథమ స్థానమయింది.

ఈ ప్రజానీకం లౌకిక వ్యవహారాల్లో మునిగిపోయి హరిహరులకు భేదాన్ని పాటించి, ఒకరికన్నా ఒకరున్నతులని భావించి పరస్పర దూషణ భూషణలకు పాల్పడే అవకాశముంది. అందువల్ల ఈ కథ ఒక విచిత్రంగా జన వ్యవహారంలో వ్యాపించి పోయింది. ఆంజనేయునిది హరుని అంశ, రామచంద్రుడు హరియే. హరిహరులిద్దరొక్కరే; ఓటమి గెలుపులనేవి వారికి లేనేలేవు. అదీగాక భక్తి అన్నిటికన్నా ఉత్తమోత్తమ మని నిరూపింప

బడింది. భక్తిపరుడైన వానికి అసాధ్యమనేదిలేదని తెలియజేయబడింది. ఈ సంఘటనద్వారా కేవలం భక్తివల్లనేగాక భక్తిద్వారాకూడా ఎట్టి అసాధ్యమైన కార్యాన్నయినా సుసాధ్యం చేయవచ్చును అనే సందేశం అందుతోంది.

మానవునకు అంతఃకరణ పారిశుధ్యం ఎంతో ముఖ్యం. భౌతికమైన ఈ శరీరం ఎప్పుడూ మలిన భూయిష్ఠమే. దానికి తోడు మనస్సు కూడా కల్మషాత్తమై ఉంటే సామాజిక నియతికి భంగం ఏర్పడుతుంది. ప్రకృతిలో అన్నిరకాల కాలుష్యాలేర్పడుతాయి. అందువల్ల అంతఃకరణ స్వచ్ఛత అన్నిటికన్నా ముఖ్యం అని నొక్కిచెప్పడం జరుగుతుంది. మరి ఈ స్వచ్ఛత అనేది భక్తివల్లనే సాధ్యమవుతుంది. ఇక అట్టిభక్తి పరులీ ప్రపంచంలో ఏదైనా సాధించగలుగుతారు. ఆంజనేయునియొక్క ఈ భక్తి విజయం ఇదే తెలియజేస్తోంది.

## మందలింపు

చిరంజీవియైన ఆంజనేయుడు అనేక యుగాల్లో కనిపిస్తాడు. ద్వాపరంలో పాండవ వనవాసంలో ఆంజనేయునికి భీమునికి సంబంధించిన ఒకథ ఉంది. అరణ్యంలో పాండవులున్నప్పుడు సౌగంధిక పుష్పాలు తీసుకొని రావడానికి భీముడు బయల్దేరతాడు. తనను ఆటంక పరిచేవారు కానీ, ఆపేవారుకాని ఎవరున్నారనే అహంకారంతో భీముడు సాగిపోతుంటాడు. అతని దారికడ్డంగా తోక ఉంటుంది. తనకు కనిపిస్తున్న ముసలి కోతిని తోక తొలిగించుకొమ్మంటాడు భీముడు. చేతకాని వానిని నీవే తొలిగించుకొనిపొమ్మంటాడు ఆంజనేయుడు. భీముడెంత ప్రయత్నంచేసినా తోక తొలిగించలేకపోతాడు. తన బలంముందు ఎవరెంత అని అహంకరించిన భీముడు వినయ వినమితోత్తమాంగుడై ఆంజనేయుణ్ని దర్శిస్తాడు. ఆంజనేయుడు భీముణ్ణి ఆశీర్వదిస్తాడు. ధర్మ పరిరక్షణలో అహంకారం

కూడదంటాడు. భవిష్యత్తులో జరుగబోయే కురుక్షేత్ర మహాసంగ్రామంలో అర్జునుని ధ్వజంపైన తానుండి పాండవ విజయానికి తోడ్పడతానంటాడు. భీముడు మహా ప్రసాదమని పునః పునః ప్రణామంచేసి, ఆంజనేయుని దర్శనంవల్ల తనజన్మ ధన్యమైనట్లుగా భావిస్తాడు.

ఒక నాడు మహాబలవంతులైయుండి జీవిత చరమదశలో అడుగు పెట్టిన మహానుభావులు, బలగర్వంచేత మిడిసిపడేవారికి సరియైన దారి చూపించాల్సిన అవసరముంటుంది. లేకుంటే ఆశక్తి సమాజ విచ్ఛిన్నతకు, జాతి అనైక్యతకు దోహదం చేస్తుంది. మహాబలవంతులైన వారుకూడా దైవంముందు, ధర్మంముందు, సత్యంముందు తలవంచాల్సిందే. లేనట్టయితే సత్యధర్మదైవ ధిక్కారంచేత సంక్షోభ వాతావరణ సృష్టికి కారకులవుతారు. ఇలాంటి అనేక విషయాలు ఆంజనేయుని నీతిబోధద్వారా భీముని గుణపాఠంద్వారా వ్యాఖ్యానించుకోడానికి వీలుంది. ఓశక్తిముందు మరోశక్తి పరాజయం పొందడం కాదిది. ఋజుమార్గాన నడిచిన ఓదివ్యశక్తి, మరో శక్తిని మార్దవంగా మందలించింది. మానవతా పథంవైపు మళ్ళించింది. శక్తి అనేది దివ్యకార్యాలకు ఉపయోగపడాలని ప్రబోధించింది. అలాంటి శక్తికి యెప్పుడూ తన సహకారం అందుతుందని అభయహస్తమిచ్చింది.

## హిందూధ్వజం

పరమ పూజనీయమైన కాషాయధ్వజాన్ని మనం మన ఆశయాలకు ఆదర్శాలకు సంకేతంగా భావిస్తాం, గుడులపై, మఠాలపై, ఆశ్రమాలపై యెగిరే ఈ ధ్వజమే భగవధ్వజం. అది మన తాత్వికతకు చిహ్నం. అదిమన పారమార్థిక చింతనాదర్శం. సంధ్యావర్ణ సంశోభితమైన కాషాయధ్వజం త్యాగానికి ప్రతీక. త్యాగ జీవనమే పరమోత్తమంగా భావించి

మన ప్రాచీన ఋషులు, సన్యాసులు మొదలగు వారంతా కాషాయ వస్త్రాల్నే ధరించారు.

అలాంటి కాషాయధ్వజం ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో విజయుని రథం మీద రెపరెపలాడుతోంటే, ఆధ్వజాంతర్భూత శరీరుడై ఉన్నాడాంజనేయుడు. కౌరవపాండవ సంగ్రామంలో చివరికి ధర్మ పక్షమే జయించింది. మన భూభాగాన్ని, మననదీజలాల్ని ఈనాటికీ యెవరైనా అక్రమిస్తే ఆ ఆంజనేయుని శక్తి నారాధిస్తూ భగవధ్వజ చ్ఛాయలో నడిచి వాటికి ముక్తి కలిగించాల్సిన అవసరముంది. మంది రాల్ని కొల్లగొట్టి మనభూమిల్ని ఆక్రమించే హిందుద్వేషులైన దురాక్రమణదారులకు ఈనాటికీ బుద్ధిరాలేదు. శక్తిహీనమైన జాతి ప్రపంచ ప్రజానీకం ముందు పరిహసింపబడుతుంది. చేవలేని జాతిగా చరిత్రదానికి ముద్రవేస్తుంది. చరిత్రలోమనంమనంగా మిగలాలంటే ఈ నాటికైనా సింధూర వర్ణగాత్రుడై, కాషాయధ్వజాంతర్భూతుడై యున్న ఆ ఆంజనేయస్వామిశక్తిని ప్రతి హిందువూ పొందాల్సిందే. ఆనాడు పార్థుని ధ్వజంపై నిలిచాడంటే ఈనాటికీ మన అందరికీ ప్రేరణ ఇవ్వ డానికనే అంతరార్థాన్ని అందరూ గుర్తించాల్సిందే. ఆధ్వజాన్నిచూసి ఉత్సాహ సమన్వితులు కావాల్సిందే ! !

## అణువణువునా ఆంజనేయుడే

"కోతులు పుట్టాయి - కొమ్మలు విరిచాయి - వారధి కట్టాయి - లంకకు వెళ్ళాయి - రావణుని చంపాయి - సీతను తెచ్చాయి - రాముని కిచ్చాయి."

"కట్టె - కొట్టె - తెచ్చె"

ఇంతేనాకథ. అంతరార్థాలెన్నెన్ని! సందేశాలు, ఆశయాలు, ఆదర్శాలు ఎన్నెన్ని? లోచనాలోచనాలుంటే అడుగడుగునా అమృతం ఉద్భవిస్తుంది; అభ్యుదయ పథం కనిపిస్తుంది.

ఆరామాయణ పాత్రలందించిన సందేశాలు జనమున్నంతవరకు జగమున్నంతవరకు అజరామరాలు. ప్రతి పాత్ర విశ్వంలోని మానవులందరూ గుర్తుంచుకోదగ్గ మంచో చెడోచేసింది. ఆ పాత్రలే మంచిని ఆచరించమంటాయి. చెడును విసర్జించ మంటాయి. కావ్య సందేశం ఇస్తుందంటే కావ్యంలోని పాత్రల ప్రవర్తనలే ఇస్తాయి.

అలాగా అందరిలో అగ్రగామిగా నిలిచే ఆంజనేయస్వామి ఈ హిందూదేశంలోని గుండెగుండెలో గుడిగట్టుకొని ఉన్నాడు. ఉండడంకాదు. ఆయన ఆదర్శాలు, ఆయన సందేశాలు, ఆయన సాహసౌదార్యాలు హిందూ జీవనంలో చైతన్యవంతమై కాంతిపుంజాల్ని వెదజల్లాలి. అణువణువునా ఆంజనేయుడే మనందరికీ ఆదర్శంగా నిలవాలి.

భారత్ మాతాకి జై.

# జాతి జీవనంపై రామాయణ ప్రభావం

భారత రాజ్యాంగ నిర్మాణ సందర్భంలో మహమ్మదీయులు, క్రైస్తవులు, పార్సీలు మొదలైన వారు పోగా భరతఖండంలో మిగిలిన జాతినంతా యేమనాలని రాజ్యాంగ రచయితల్లో మీమాంస పుట్టింది. తర్కించి తర్కించి మిగతా వారి నందరిని హిందువులనాలని తీర్మానించారు. ''హిందూకోడ్''ను సృష్టించారు. వారికా మీమాంస ఎందుకు పుట్టింది ! పుట్టింతర్వాత ఎందుకు హిందువులని నిర్ధారించారు ! దీనికి ప్రబలమైన కారణాలున్నాయి.

## ఎవరు హిందువు !

ఈ దేశాన్ని చాలాకాలం నుండి హిందూదేశం అంటున్నారు. ఈ దేశంలో అనాదిగా నివసిస్తోన్న ప్రజల్ని హిందువులంటున్నారు. ఈ హిందూ శబ్దం సింధూ శబ్దం నుండే పుట్టిందని పాశ్చాత్య పండితు ఉవాచ. హరప్పా మొహంజోదారో ప్రాంతంలో ఈనాగరికత ప్రప్రథమం ఆవిర్భవించిందని, ఆ సమీపంలోనే ప్రవహిస్తున్న సింధూనది పేరుతో ఈ దేశానికి సింధూదేశమనే పేరు వచ్చిందని, ఆ పేరే వికృతిని చెంది హిందూ దేశంగా మారిందని ఆంగ్ల వైమర్శికుల సారాంశం.

అదీగాక సకారోచ్చారణలేని పాశ్చాత్య భాషలు కొన్ని సకారాన్ని హకారంగా పలకడంతో సింధూ శబ్దం హిందూగా మారిపోవడ

జరిగిందని. ఆసియా అనుపదం ఆర్ష్య అనువానికి వికృతియని, ఆర్ష్యఖండ మందలి జనులనే ఆర్యులని పిలిచారని, మనదేశంలోని అందరు ఆర్యులేఅని, ఆర్యద్రావిడ భేదం కావాలని చేసిందే అని ఇటీవలి కొందరి పరిశోధనల ద్వారా తెలుస్తోంది. ఆర్య హిందూ శబ్దాలకు భేదమేంలేదని ఆధునిక భారతీయ చారిత్రకుల విశ్వాసం. కాలాంతరంలో హిందూ శబ్దానికి ఇంకా రకరకాల వ్యుత్పత్తులూ వ్యాఖ్యానాలు ఉద్భవించాయి.

హిమాలయాల నుండి హిందూ మహాసముద్రం వరకున్న భూమిని హిందూదేశమంటారు. ఈ దేశంలో ఉన్న ప్రజల్ని హిందువులంటారు. పర్వతానికి సముద్రానికి పేర్లు వాటి గుణాల్నిబట్టి వచ్చివుంటాయి. రెండింటి ఆద్యక్షరాలు ఒకటై సముద్ర నామంలోని బిందు పూర్వక 'దూ'కారం కలసి హిందూ శబ్దంగా ఏర్పడి ఉంటుంది; కొందరిలా ఊహించారు.

మంత్రాక్షరాలైన 'ఓం హ్రీం' అనేవి సర్వశక్తి యుతాలు. అందులో ఓం అనేది పరబ్రహ్మ స్వరూపం. ఇక 'హ్రీం' అనే అక్షరం నుండి 'హిం' పుట్టింది. 'హిం' అంటె గోవు అని అర్థం. 'దు' అంటె ఇచ్చుట అని అర్థం. గోవు ఇచ్చేవి పాలు, పాలవల్ల పుష్టికలుగుతుంది. పుష్టి మనిషి మేధాశక్తిని పెంచి జ్ఞానవంతుణ్ని చేస్తుంది అందువల్ల హిందూ అంటే జ్ఞాని అని అర్థం. ఈ విధంగా మరికొందరు తేల్చి చెప్పారు.

మహమ్మదు నుంచి వచ్చిన వాళ్లు కాబట్టి మహ్మదీయులు, క్రీస్తు నుంచి వచ్చిన వాళ్ళు కాబట్టి క్రైస్తవులు. అట్లే హిందూ హిందూ నుండి వచ్చిన వారు హిందువులై ఉంటారు. సరే! మహమ్మదు క్రీస్తులు ప్రాకృత పురుషులో పైగంబరులో దేవునిబిడ్డలోగాని వారి పేరిట ఒకజాతి నెలకొనేట్టు చేసి పోయారు. అట్లే 'హిందూ' అనే పేరున్నయే అవతారపురుషుణ్నుంచో, దేవుణ్నుంచో ఈ జాతి పుట్టి ఉంటుందా అని కొందరు సందేహించారు.

హీనత్వాన్ని దూరువాడు 'హిందూ' అని, హింసను దూరువాడు 'హిందూ' అని కూడా అన్నవారు లేకపోలేదు.

మొత్తం మీద యేదో ఒక అర్థం - లేదా అన్ని అర్థాలు మనవే అని చాలామంది సరిపెట్టుకున్నారు. కాని ఇంతటితో తృప్తిచెందక హిందూ శబ్దానికి సరియైన నిర్వచనం చెప్పలేమని, అది ఒక జాతిగాని మతంగాని కాదని, అది విశ్వకళ్యాణ కారియైన సంస్కృతియనీ, ధర్మమనీ, మానవత్వము మూర్తీభవించిన ఓ మహత్తర అర్థం ఆ శబ్దానికి ఉందని మహాత్ములెందరో అన్నారు. అంటే హిందూ శబ్దానికి మానవత్వమని, ఉత్కృష్ట సంస్కృతియని అర్థం చెప్పినట్లయింది.

ఒక వ్యక్తికీ, ఓ దేశానికి, ఓ జాతికి చెందింది కాక ఓ మహత్తర సంస్కృతికి ప్రతీకగా హిందూ శబ్దం ఆవిర్భవించింది.

ఇంత విశ్వవ్యాప్తమైన అర్థాన్ని సంకుచిత పరిధుల్లోకి లాగి మనకు మనం ముడివేసుకోక ముందే పాశ్చాత్య పండితులు ముడి వేశారు. కాదని పారతంత్ర్యంలో ఉన్న మనం నిరూపించ లేనందువల్ల కాలం నిర్ణయం చేసేసింది. ఈ దేశం హిందూస్తాన్‌గా - హిందూ రాష్ట్రంగా, ఈ ప్రజలు హిందువులుగా పిలువబడ్డారు. ఈదేశంలో కొందరు మాట్లాడే భాష హిందీగ పిలువబడుతోంది. ఇక ఈ విషయం అక్షరమై పోయి దృఢంగా నాటుకు పోయింది అందుకే రాజ్యాంగ రచనా సందర్భంలో ముస్లిం, పార్సీ, క్రైస్తవేతరుల నందరిని తప్పనిసరిగా హిందువులు అనాల్సి వచ్చింది.

## రామాయణ పూర్వ గ్రంథాలు

అయితే ఈ హిందూ జాతి ఆచార వ్యవహారాల్ని అభ్యుదయపు టూహోల్ని ఓస్థిరపథం మీద నడపడానికి అన్నిటి కన్నా మూలాధారమైన

గ్రంథం రామాయణమే అనాలి. రామాయణమే యెందు కనాలి! అంతకు పూర్వం ఉన్న గ్రంథాల ప్రభావం ఈ జాతిమీద పడలేదా! అన్న ప్రశ్న లుద్భవిస్తాయి. రామాయణం ఆది కావ్యం. అంతకు పూర్వం వేదాలు-ఉప నిషత్తులు - స్మృతులు మొదలైన గ్రంథాలున్నాయి. వేదాల్లోని బీజార్థాల్ని బిందు భూతార్థాల్ని విపులం చేశాయి ఉపనిషత్తులూ-స్మృతులూ. వేదభాష కన్నా ఉపనిషత్తుల భాష, స్మృతుల భాష కొంత సులభంగా ఉన్నా ఆ నాటి నుండి నేటి వరకు ఆ బాష రాని వారి కవి 'చిటారు కొమ్మన మిఠాయి పోట్లాలే'. పండితులు చెప్పిన సాంప్రదాయిక అర్థాలకు తలలూచారె గాని సమగ్రావగాహన చాలా మంది చేసుకో లేదు. ఆ రామాయణ పూర్వ గ్రంథాల్ని సరిగ్గా అర్థం చేసుకున్న వారు, ఆచరించిన వారు ఉన్నా వారు పాశ్చాత్యుల వ్రాతల మరుగున పడిపోయారు. కాని లౌకిక వాఙ్మయంలో రచింపబడి, ఉపదేశాది సద్గుణాలతో విరాజిల్లిన రామాయణ మహా కావ్య ప్రభావం హిందువుల నరనరాల్లో ప్రాకి పోయిందనడానికి అనేక నిదర్శనా లున్నాయి.

## రామాయణం

రామరాజు అయోధ్యను పరిపాలించేకాలంలో ఆశ్రమంలో శిష్యులకు శిక్షా విద్యాభ్యాసాదులు గరపుతున్న క్రాంత దర్శియైన వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి గానం చేశాడు. ఆ పాటనే కుశలవులు పాడారు. అదే రాముడు విన్నాడు; సీత విన్నది; జనం విన్నది; జగం విన్నది. రామ చంద్రుని కాలంలోనే రామాయణం ప్రపంచమంతా వ్యాపించి పోయింది. వివిధ భాషల్లో రామాయణం రాసుకున్నారు. ఆ ఆయణాల్లో మార్పులూ చేర్పులూ, కూర్పులూ చేరి కలగా పులగమై యేది మాతృకో యేది పుత్రికో గుర్తించరాని రీతిగ మారిపోయాయి.కాని అన్యదేశీయ భాషారామాయణాలకూ భారత దేశంలోని సర్వ భాషా రామాయణాలకూ, రామాయణ కథాంశాన్ని గ్రహించిన అన్ని గ్రంథాలకూ ఆది కవి వాల్మీకి విరచిత రామాయణమే

మూలమని ప్రసిద్ధులైన మేధావులందరూ సిద్ధాంతీకరించారు. సమస్త భాషల్లోకి యెలా యెలా రామాయణం చొచ్చుక పోయిందో - అలా అలానే హిందూ జీవన రంగలోకి ప్రవేశించింది.

ఆకథా నాయకుణ్ని అంటే శ్రీరామచంద్రుణ్ని వాల్మీకి కవిచంద్రుడు ప్రాకృత మానవునిగానే చిత్రీకరించాడు. నిష్ఠా నియమాలున్న ఉదాత్త గాంభీర్య మూర్తిగా మలచాడు. కాని ఆ మానవుణ్ని ఈ జనం దేవుణ్నిగా చేసింది. ఊరూరా గుడులు కట్టించింది. రామచంద్రుని గుణగణాలు గానం చేసింది. ఆచరించిన వారంతా రామచంద్రులవుతారంది. రామ భక్తుడైన ఆంజనేయుణ్ని త్యాగమూర్తిగా నిస్వార్థ సేవాపరునిగా ఆరాధించి ఈ జనం అడుగడుగునా అతని నామం జపించింది. గుండె గుండెలో ఆంజనేయుని గుడిని కట్టుకుంది. హిందూ దేశంలోని ప్రతి హిందూ మహిళ సీతా మహా సాధ్వి కష్ట సుఖాల్ని తలపోసి తలపోసి, వలపోసి వలపోసి ఆమె గుణ గణాల్ని సమైక్యం చేసుకొంది; సంలీనం చేసుకొంది. ఇలా రామాయణం లోని అనేక పాత్రల మంచీ చెడులూ, ఆశయాలూ; ఆచరణలూ హిందూ జీవనంలో అడుగడుగునా భాసిస్తాయి. ప్రతి అడుగునూ అవే వేయిస్తాయి.

## సంఘ శ్రేయస్సుకొరకే యజ్ఞం

ఈ దేశంలోని ప్రజలంతా నా వాళ్ళు. నేను వారూ అందరం ఒక్కటే, అనుకున్న రాజరిక వ్యవస్థలోని పాలకులు, పాలితుల శ్రేయస్సు కొరకు సమాజ కల్యాణం కొరకు పాటుబడ్డారు ఆ సమాజ కల్యాణార్థమే ఆవిర్భవించాయి యజ్ఞయాగాదులు. రామాయణ కాలంకన్నా పూర్వం ఈ యజ్ఞాలున్నాయి. త్రేతాయుగంలో రాజులూ, మునులూ కోకొల్లలుగా యజ్ఞ యాగాదులు చేశారు. ఈ యాగాదులకయ్యే వ్యయాలకు ఏ పాలకుడు

(4)

తమ పాలితుల్ని పీడించలేదు, తాడించలేదు. పీడనలకూ తాడనలకూ పూనుకొనినట్లు ఏ సాక్ష్యాలూ కథలూ లేవు. ఈనాడు జాతీయ సాహితీ సంస్కృతుల పునరుత్థానం నిమిత్తం మహాసభల్ని నిర్వహించి ప్రజా ధార్మిక పరిషత్తులు జాతి యొక్క సర్వ క్షేత్రాల్ని ఎలా చైతన్యవంతం చేస్తున్నాయో, ఆ విధంగానే ఆ కాలంలో యజ్ఞయాగాదులు నిర్వహించి సాంస్కృతికాది కార్యక్రమాలద్వారా సంస్కృతీ బీజాల్ని వెదజల్లి ప్రజల్ని విజ్ఞానవంతుల్ని చేసేవారు. దేశంలో కరువు కాటకాలు, అరిష్టాలు భ్రష్టాచారాలు సంభవించే కాలంలో పదిమంది ఈ విధంగా కలుసుకొని యజ్ఞయాగాదులు చేసి, మంచీ చెడ్డలు చర్చించి భవిష్యత్ప్రగతికి ప్రణాళికా రచన చేసేవారు. రామాయణంలో దశరథుడు, రాముడు, రావణుడు యజ్ఞాలు చేశారు. యజ్ఞాలల్లో కొన్ని ఎదుటి వ్యక్తి పతనాన్ని ఆకాంక్షించి చేసే క్షుద్ర శక్తుల ఆరాధన కూడా ఉన్నట్లు రాక్షసాది సంఘవిద్రోహుల కార్యక్రమాలద్వారా సుస్పష్టమవుతుంది అంతకుముందున్నవి; ఆనాడున్నవియైన ఈ యజ్ఞ యాగాదుల ప్రభావం హిందూ జీవనంపై నిండుగా ఉంది, వ్యక్తి స్వార్థంతో, తాత్కాలిక ప్రయోజనాకాంక్షతో చేసేవికావు యజ్ఞాలు. సమాజ కాల్యాణాన్ని విశ్వ శ్రేయస్సును ఆకాంక్షించేవి కాబట్టి వీటికున్న పవిత్రత అసాధారణమైంది.

## ఆరాధనలో ఏకత

ఒక్క వైదిక మతంలోనే అంటే హిందూత్వంలోనే భిన్న సిద్ధాంతాలు, విభిన్న ఆరాధనా దైవతాలు ఆవిర్భవించాయి. మడిగట్టుకొని "నన్ను ముట్టకు నా మాలకాకి" అనడం సంకుచితం. తన సిద్ధాంతంలో మరొకటి యేదీ కలువనివ్వకుండా ఉండడం అణుయుగంలో అజ్ఞానం క్రిందజమ. ఈ సంకుచితత్వం, ఈ అజ్ఞానం ఉన్నదికాదు, హిందూత్వం. అందువల్లనే ఈశ్వరుడొక్కడే అని ప్రతిపాదిస్తూ కూడా సృష్టి స్థితిలయ

కారునిగా అయన్ను విభాజ్యంచేసి త్రిమూర్త్యాత్మకమైన పూజా విధానాన్ని ఆచరణలో పెట్టింది. ఒక్కడు కాడు దేవుడు-ముక్కోటి దేవతలని మనిషి మనిషికో మాధవుణ్ణి సృష్టించింది. జీవుడే దేవుడనే సిద్ధాంతాన్ని ప్రతి పాదించింది. నాడు ముక్కోటి దేవతలని అన్నమాటనే కొద్దిగా మార్చుకొని అద్వైత సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకొని ఈనాడు అరవై కోట్ల దేవతలనాల్సి వస్తోంది. మనలో ద్వైతులున్నారు,అద్వైతులున్నారు, విశిష్టాద్వైతులున్నారు. శైవులున్నారు, వీర శైవులున్నారు, వైష్ణవులున్నారు, ఇంకా ఎందరో ఉన్నారు. జిహ్వాకో రుచి పుర్రెకో బుద్ధి అన్నట్లు ఎవరి పూజా విధానాలు వారికున్నవి. ఎవరి ఆలోచనా ధోరణి వారికున్నది. కాని అందరికీ ఆరాధన ద్వారా పొందే మోక్షమనే ఏకత ఉన్నది. ఏకత్వంలోనుంచి భిన్న భిన్నంగా చూసే శక్తి ఉంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శించే సంయ మనం ఉంది. మనలో మనకు ఆశయాలల్లో అభిరుచులల్లో దృక్పథాలు వేరు వేరుగా ఉండవచ్చు. మనం అనాటి రామ రావణుల లాంటి వారము కావచ్చు-కాకపోవచ్చు; కాని మనం దేవుని గుళ్లో అందరం సరిసమానులం. పరస్పర వైరుధ్యాలూ-అపోహలు-కొరకొరలు ఉండవచ్చు; కాని మన ఆరాధనలో ఏకత ఉన్నది. ఇదికూడా రామాయణం పెట్టిన భిక్షయే. మహా భయంకరమైన రామ రావణ సంగ్రామానికి పూర్వం రామేశ్వరంలో పరమేశ్వరుణ్ని రామ రావణులు కలిసి ఆరాధిస్తారు. పులీ మేక ఒక్క యేరులో నీళ్ళు తాగాలంటామే అట్టిదే యిది! అంతకన్నా గొప్పది. ఎందు కంటే పులిమేకలది భౌతిక శరీరాల స్నేహమే. కాని రామ రావణుల ఆత్మ ఆ క్షణకాలంలో ఆ పరమేశ్వరునిలో ఐక్యమయింది, అక్కడ అవి రెండూ కలిసిపోయాయి. ఆనందంపొందాయి. ఈ విధంగా భిన్నత్వంలో ఏకత్వం దర్శించే ఆరాధనలో ఏకత మనకు రామాయణం నుండే సంక్రమించింది.

## సమాజ దర్పణం

రామాయణ మహాకావ్యంలో విభిన్న మనస్తత్వాలున్న వ్యక్తులతో పాటు సమాజ పరిశీలన పరిపూర్ణంగా ప్రతిబింబిస్తోంది. నోములు, వ్రతాలు, ధర్మాలు, ఆటలు, పాటలు, విద్యలు, ఆయుధాలు, శాస్త్రాలు, వేటలు, సేద్యాలు, వాణిజ్యాలు, పెండ్లిళ్లు, చావులు, కర్మ కాండలు, శ్రీకారాలు, శోకాలు, కట్టుబాట్లు, విహారాలు, వినోదాలు, విలాసాలు, యుద్ధాలు, మంత్రాలు, తంత్రాలు, కుతంత్రాలు, వేషిళ్లు, ఓదార్పులు, శ్రమలు, ప్రతిఫలాలు..................ఒక్కటేమిటి సమాజంలో ఉన్న అన్నీ ఆయా సందర్భాల్లో చర్చించబడ్డాయి; వివరించబడ్డాయి. రామాయణ రచనా కాలంనాటి అనేక ఆచార వ్యవహారాలు హిందూ జీవన పద్ధతుల్లో ఇంకా ఉన్నాయి. అయితే ఇందులో కొన్ని వ్యక్తి సమాజమూ అవసరాల దృష్ట్యా మరో రూపు సంతరించుకున్నట్లుగా అనిపిస్తాయి. పాశ్చాత్య ఖండాలనుండి మనం దిగుమతి చేసుకొన్న విజ్ఞానం - ఆయుధాలు చాలా వరకానాడున్నట్లుగా రామాయణాది గ్రంథాల ద్వారా తెలుస్తోంది; కాని అవి మధ్యకాలంలో ఎలా లుప్తమయ్యాయో ముందెన్నడన్నా కాలమే సమాధానం చెప్పాలి. పోయిన వెన్నయినా, రామాయణ కాలంనాటి ఆచార వ్యవహారాలైన ఇచ్చి పుచ్చుకోలు దగ్గరినుండి శ్మశాన కర్మకాండవరకు ఇప్పటికీ అనేకం ఉన్నాయి.

## సంఘటిత శక్తి

తమలో తాము సంఘర్షించుకుంటూ హిందువులు అనైక్యతతో మెలగారని చెప్పడానికి చరిత్రలో అనేక సాక్ష్యాలున్నాయి. వాటినుండి వచ్చిన ఫలితాల వల్లా చరిత్రగతులూ మారాయి; మహాత్ముల మతులూ మారాయి. అందువల్ల దుష్ట శక్తుల సంహారార్థం సంఘటితశక్తి, సమైక్య

చైతన్యవాణి యెంతో అవసరం అని సంస్కర్తలు ఘోషించారు. ఏ ఒకటి రెండు సమయాల్లో హిందువులు సంఘటిత పడ్డా, కుతంత్రాల వెల్లువల్లో కొట్టుకుపోయి ఛిన్నా భిన్నమయ్యారనే చెప్పాలి. ఆ కొంత కొంతన్నా సంఘటిత మవడానికి ఈ హిందూ అమాయిక ప్రజానీకానికి రామాయణమే ప్రేరణ ఇచ్చింది. రావణుని దుష్టశక్తి యెల్ల లోకాల్ని ఆక్రమించి పతివ్రతల మాన ప్రాణాల్ని అపహరిస్తుంటే రాజులు చేతులు ముడుచుకొని కూర్చున్నారు. తనదాకా వస్తేగాని శ్రీరామునికీ అసలు సంగతి తెలియ లేదు. రావణుని ఆనూపానులు హనుమంతుడు కనుక్కొని వచ్చాక వానర బలగాన్ని సమాయత్త పరచుకొని లంకపై దండయాత్ర చేశాడు. రామ సుగ్రీవుల మైత్రికి వాలివధయే ఒప్పందం అని యెంత వినబడుతున్నా అది దుష్టశక్తిని త్రుంచడానికి కంకణం గట్టుకొన్న సచ్ఛీలునికి చేసిన సహకారమే అని అనాల్సివస్తుంది. ఈ కథయే సమైక్యానికి సంఘటిత శక్తికీ నాంది. ఈనాడు ఏ పాకిస్తానో ఏ చైనా దేశమో దురాక్రమణ చేస్తే మనకు ప్రేరణ ఇచ్చేది రామ సుగ్రీవుల మైత్రియే. దుష్టశక్తుల దునుమడానికి ఆనాడు ఏర్పడ్డ ఆ మైత్రి అనే సుసంఘటిత శక్తి ఇప్పటి కన్నా ఇంకా ఇబ్బడి ముబ్బడిగా హిందూ జీవనంలో పెనవేసుకొని పోవాల్సిన ఆవశ్యకత ఉంది.

## నిస్వార్థ సేవ - త్యాగం

త్యాగశీలతకూ నిస్వార్థ సేవా పరాయణతకూ రామాయణం పెట్టింది పేరు. రాణాప్రతాప్-శివాజివంటి హైందవ వీరులు రూపుదిద్దుకొన్నారంటే రామాయణాది గ్రంథాలవల్లనే అని చెప్పాలి. ఈ గుణాలు రామాయణంలోని అనేక పాత్రల్లో ఉన్నాయి. కాని అందరికన్నా అగ్రగామిగా నిలిచేవాడు ఆంజనేయుడు. కేవలం రాముని మూర్తి మత్వానికే, ఏకపత్నీ వ్రతత్వానికి దేశభక్తికి సంపూర్ణంగా దాసోహ మన్నాడు. రాముణ్ని నమ్మాడు - తన

హృదయంలో నిలిపాడు. శరణాగతుణ్ని అంటూనే రాముని పత్ని జాడనే కనుగొన్నాడు. దాసుణ్ని అంటూనే రామరాజు కన్నా మిన్నగా పరాక్రమాన్ని ప్రదర్శించాడు. మేడలూ-వాడలూ, మిద్దెలూ-గోపురాలు కోరలేదు; రాముని పాదాలే దిక్కన్నాడు. ఈ దాస భక్తికి హిందూత్వంలోనూ హిందువుల జీవనంలోనూ అత్యంత ప్రాధాన్యముంది. నిస్వార్థ సేవా — త్యాగము చివరికి భక్తి వైపుగా పరిణమించింది. హిందువుల హృదయ కుహరాల్లో చెరగని చెదరని రూపుతో హనుమంతుడు నిలిచిపోయాడు. అతని శక్తి యుక్తులూ, గంతులూ - కుప్పిగంతులూ హిందూ జీవన ఫలకంపై అక్షరాలై నిలిచిపోయాయి.

## కుటుంబ వ్యవస్థ

హిందూత్వం పైన హిందూ జీవనంపైన రామాయణంలోని కుటుంబ వ్యవస్థ నేటివకు రాజ్యం చేస్తూనే ఉంది తల్లి, తండ్రి, కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు, అల్లుండ్రు, ఆత్మీయులు అనబడే కుటుంబ వ్యవస్థ నాడూ ఉంది, నేడూ ఉంది. అవిభక్త కుటుంబాలూ, పెద్దవాళ్ళయి సంపాదనా పరులయ్యాక విభక్త కుటుంబాలు నాడున్నాయి - నేడున్నాయి. అన్నదమ్ముల అనురాగాలు, ఆలుమగళ్ళ దాంపత్యాలు, కోపతాపాలు, వదిన మరదళ్ల పరిహాసాలు కుటుంబ వ్యవస్థలో మరపురాని మధుర ఘట్టాలు. కుటుంబంలోని యజమాని అందరి మంచీ చెడ్డలు చూస్తూ, నడవడుల్ని పరిశీలిస్తూ నడిపించేవాడు-నడిచేవాడు. గృహిణి కొడుకులను, కూతుళ్లను, కోడండ్రను సమానురాగంతో చూసేది. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ తమతమకు కేటాయించబడ్డ బాధ్యతల్ని సక్రమంగా నెరవేర్చేవారు. ఇంటి పెద్దకు సర్వాధికారులుండడం, అతని మాటను అందరూ గౌరవిస్తుండడం, జరుగుతుండేది కోడండ్ర స్వాతంత్ర్యం కొంత కట్టువడినట్టు అనిపిస్తుంది.

అత్తల అధికారం-ఆరళ్లు ఉన్నట్టనిపించినా కౌసల్యాదులు తమకోడండ్రపై యెనలేని అనురాగంతో వ్యవహరించినట్లుగా తెలుస్తోంది.

తండ్రి ఆస్తికి ఒక్క పెద్దకొడుకేకాక తనూజులందరు సమాన భాగస్వాములే అనే విధానం రామాయణం ద్వారానే హిందూ సమాజంలో నాటుకు పోయిందనిపిస్తోంది. రామ వనవాస గమనానంతరం భరతుడ యోధ్యను పరిపాలించడమే ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు. పెద్దవాడు సచ్ఛీలుడూ సక్రమ పరిపాలకుడు అయినప్పుడు అందరూ కలసి ఉన్నట్టుగా రావణానుజులే నిదర్శనం, శ్రీరామాదులుకూడా. ఇవి నేటి అవిభక్త హిందూ కుటుంబాలకు మూలకందాలని చెప్పవచ్చు. వానర జాతిలో కూడా ఇలాంటి కుటుంబవ్యవస్థనే ఉండిందడానికి రామాయణంలో దాఖలాలున్నాయి. ఆ కుటుంబ వ్యవస్థనే హిందూ జీవనంలో వెళ్ళూనుకొనిపోయిందనడం నగ్న సత్యం.

## అల్ప జీవుల అనల్ప సహాయం

ఈనాడు దేశం కొరకు, ధర్మం కొరకు, స్వేచ్ఛ కొరకు ఇంగ్లీష వారితో భగత్సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్లు పోరాడి ఆ ర్పణం గావించారంటే వారికి ప్రేరణ రామాయణాది గ్రంథాల దొరికింది. హిందూ జీవనానికి రామాయణానికి అవినా భావ సంబం ఉందేమోగాని వీరి ఆత్మత్యాగానికేం సంబంధం అనే ప్రశ్న పుట్టొచ్చు ఇది నిజమే! కాని రామాయణాది గ్రంథాల్లోని త్యాగశీలురే వారిలోపొరల్లి ప్రవేశించారనాలి. అల్పజీవియైన ఉడత రామునికి వారధి నిర్మాణంలో తోడ్పడింది. జటాయువు సీత అనే ధర్మాన్ని కాపాడడానికి దుష్టశక్తితో తలపడి అసువులు వీడింది. ఈ అల్పజీవుల ఆత్మార్పణ కథానికలు హైందవ వీరుల హృదయకుహరాల్లో జ్ఞారభద్గా స్వాతంత్ర్య సమరగబలి

వేదిక మీద వీరంతా పూజా పుష్పాలయ్యారు. హిందూ జీవనంలో అణు వణువునా ఈ రామాయణకథ వ్యాపించకుంటే ఆదర్శ ప్రేరణలూ - ఆచరణలూ రూపుదాల్చేవికావు.

## దుష్టబంధు పరిత్యాజ్యం

దుర్మార్గుడై మారకుండా ఉండే పక్షంలో ఎంత ఆత్మీయుడైనా వాణ్ని పరిత్యజించాలని బుద్ధిపుడుతుంది. సాధ్యమైతే మార్చడానికి, మంచి మార్గంలో మలచడానికి యత్నంచేస్తాం; దండిస్తాం; ఖండిస్తాం. ఈ విధా నాలన్నీ హిందువు రామాయణం నుండే నేర్చుకున్నాడు. రావణాసురుడు సీతాపహరణం చేశాడు. విభీషణుడు సీతను రామునికప్పగించి శరణు వేడుకొమ్మన్నాడు. తమ్ముని మాటలు అన్న లెక్కచేయలేదు. పైగా తూల నాడాడు. దుష్టుడైన ఆత్మీయుణ్ని వీడి సచ్ఛీలుడైన శత్రువుతో స్నేహం చేయడం ఉత్తమోత్తమం అని నిరూపించాడు. ఈకథా సందేశం హిందూ జీవనంపై బాగా పడింది.

ఇక రామాయణంలోని శ్రీరామచంద్రుని సర్వగుణాలు చాలావరకు ఆదర్శవాదమే అని కొందరు నిరసించినా ప్రయత్నిస్తే అన్నీ ఆచరణీ యాలే అని తేల్తుంది. ఆయన ఆ నియమాలతో నడచాడు; మరొకరి కెందుకు సాధ్యంకాదు. ఈ ప్రపంచంలో మహాత్ములైన వారెందరో శ్రీరాముని గుణగణాల్ని అలవరచుకొని ఆచరించినవారే.

## పితృవాక్య పరిపాలన

హిందూ జీవనంలో తల్లినీ తండ్రినీ గురువునూ దైవాలుగా భావించే సాంప్రదాయముంది. దైవత్వానికి చేరుకున్న మహాత్ముల మాటలు అనుభవ సారం పిండి వడపోసి చెప్పినట్లుగానే ఉంటాయి. అందుకే పెద్దల సుద్దులు

పెరుగన్నం ముద్దలు అని చెప్పడంకద్దు. రామాయణంలో రామచంద్రుడు తండ్రిమాట మన్నించి అడవులకు వెళ్లాడు. తల్లి కోరుకున్న రెండువరాలకు తండ్రి నిరుత్తరుడై చేష్టలు దక్కియున్నప్పుడు తండ్రి ఆజ్ఞయని తల్లికైక వినిపించిన మాటల్ని మన్నించాడు. జవసత్వాలుడిగి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల కోర్కెలు తనయులు కాకుంటే ఇంకెవరు తీరుస్తారు. ఆనాడు శ్రీరాముడు పితృవాక్య పరిపాలన చేశాడు కాబట్టే ఈ హిందూ జీవనంలో తండ్రి కొడుకులమధ్యా, కుటుంబ సభ్యులమధ్యా వాత్సల్యానురాగాలు దృఢంగా నిలిచిఉన్నాయి. తల్లిదండ్రులు అనుచితంగా ప్రవర్తించినా కూడా వారిమాట జవదాటగూడదా అని అంటారేమో! దీనికి సమాధానం రామాయణంలోనే ఉంది. కుశలవులు శ్రీరాముణ్ని కూడా ధిక్కరించారు.

## ఏకపత్నీవ్రతం - పత్న్యనురాగం

శ్రీరామచంద్రునికి సీతయెడల యెనలేని అనురాగముంది. భార్యాభర్తలకు పొరపొచ్చాలులేని ప్రేమ ఉండాలనే రామాయణం చెబుతుంది. సీతను విడిచే రాముడరణ్యాలకు పోవాలనుకున్నాడు. కాని సీత తానూ వస్తానంది. మీరెక్కడుంటే అదేనాకు స్వర్గమంది. శ్రీరాముని అంతరాంతరాల్లో సీతావియోగపు బాధలేకపోలేదు. ఆమె వస్తానన్నప్పుడు ఒకటి రెండు అడ్డుప్రశ్నల్ని వేసి, భయపెట్టి అవరోధించడానికి యత్నంచేశాడు. కాని అతడవి ఆమె దృఢ నిశ్చయాన్ని తెలుసుకోడానికి వేసిన అడ్డుబాట్లనే అర్థమవుతుంది. అందుకే వెంటనే అంగీకరించాడు. పదుమూడు సంవత్సరాలపైచిలుకు అరణ్యంలో ఆప్రణయమూర్తులున్నారు. చివరి సంవత్సరంలో సీతాపహరణం జరిగింది. రాముడెంత ధీరోదాత్తుడైనా సీతావియోగంతో వావిచ్చి యేడ్చాడు. జటాయువు చెప్పిన వృత్తాంతంతో సీతను అన్వేషించడం తన ధర్మంగా భావించాడు. హనుమ సుగ్రీవ అంగదాదుల సహాయంతో లంకలో ప్రవేశించి, రావణున్ని సంహరించి సీతను తెచ్చాడు. అగ్నిపరీక్ష తనకొరకు గాదు లోకులకొరకే అన్నాడు. సీతపరీక్ష నెగ్గింది;

శ్రీరాముడు స్వీకరించాడు. పట్టాభిషేకమయిపోయింది. అయోధ్యలో కొంత కాలం ఆనందంగా గడిచింది. కాని లోకుల నిందలవలన సీతనే పరిత్యజించాడు. అంత అనురాగాన్ని అడవులపాలు చేశాడు. ఒంటరిగా అంతులేని ఆవేదనఅనుభవించాడు — దుఃఖించాడు. కుమారుల్ని చూసి పశ్చాత్తాపతప్తుడై సీతను స్వీకరిద్దామనుకున్న క్షణంలో మనస్వినియైన జానకి మరో లోకం వెళ్లిపోయింది; తల్లిఒడిలో శాశ్వత నిద్రపోయింది.

"భర్త తననెంత గాఢంగా ప్రేమించినా హిందూస్త్రీ భరిస్తుంది. కాని తనను శంకించాడని తెలిసిన క్షణంనుండి కృశించిపోతుంది. ఆకృశత్వంతోనే ఆమెకన్నుమ ుస్తుంది." అన్నసందేశం సీత ఈలోకానికందించింది. ఆ భావాలే మహిళల్లో ఈనాటికి ఇంకా వున్నాయి. ఇది సంపూర్ణంగా రామాయణ ప్రభావమే

భోగలాలసులైన రాజులు ఏకపత్నీ వ్రతులుగా ఉండడం అరుదు. కాని రామచంద్రుడు ఒకే మాట, ఒకేబాణం, ఒకే స్త్రీ అన్న నియమమున్న పురుషోత్తముడు. ఆ నియమాన్ని తన జీవితాంతం అక్షరాల పాటించాడు. సీతాపరిత్యాగానంతరం యజ్ఞంలో భార్యప్రక్కన ఉండడం అత్యావశ్యకం అన్నప్పుడు స్వర్ణసీతాప్రతిమకాగౌరవం కల్పించి తన నిష్ఠకు రూపు దిద్దుకొన్నాడు.

## ప్రజాను రంజకపాలన

రామచంద్రుని పరిపాలనలో ఏసమెత్తన్నా ప్రజలు వేలు నెత్తి చూపించిందిలేదు. ఉన్నఒక్కడైనా అతని వ్యక్తిగత జీవితాన్ని దెప్పిపొడిచిందే! ఆ అవకాశంకూడా యెందుకివ్వాలనే జానకిని పరిత్యజించాడు. ఈ ఆదర్శాన్ని రంగరించుకున్నందునే "డ్యూటీ" లో ఉన్నప్పుడు భార్య చని

పోయిందని పెలిగాగ్రించచ్చినా చెక్కుచెదరని ఉక్కుమనిషిగా ఖ్యాతిగాంచాడు పటేల్. అల్పబుద్ధులకు రాముని ఆదర్శం మింగుడుపడకపోవచ్చు కాని "ఆహా" అని ప్రశంసించి చేయకపోరు! రామరాజ్యంలో ప్రజలందరూ సమస్త సుఖాల్ని పొందారు. వారికి ఈతిబాధలూ-కష్టాలు లేనేలేవు; అందుకే గాంధీగారు స్వతంత్ర భారతావిర్భావానంతరం రామరాజ్యాన్నిగూర్చి కలలు గన్నారు. అది ఆదర్శ రామరాజ్యమేకాని రాజరిక వ్యవస్థ మళ్ళీ రావాలని కోరుకోడం కాదు! ఏం చేస్తాం! వక్రభాష్యకారులు ఎప్పుడుండనే ఉంటారు! హిందూదేశాన్ని పరిపాలించే యే వ్యవస్థలోని వారైనా శ్రీరాముణ్ని ఆదర్శంగా చెప్పుకుంటారు-అంటే రామాయణం స్పృశించని రంగం లేదని తెలుస్తుంది కదా!

## భ్రాతృ ప్రేమ

ఈ హిందూ సమాజంమీద భారతంలోని దాయాదుల కలహం యెంత ఆధిపత్యాన్ని నెరపినా, అన్నదమ్ములు కలిసి మెలసి అనురాగంతో ఉన్నప్పుడు "వారికేం రామలక్ష్మణుల్లా ఉన్నా"రని అంటారు. అలాంటి భ్రాతృ ప్రేమను ఈ సమాజం అభిలషిస్తోంది. కలతలూ కలహాలూ లేని అవిభక్త విభక్త కుటుంబాల అన్నదమ్ములు ఈ నాటికీ రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల్లా మెలగుతున్నారు.

అయితే ఆ కాలంలోనే అనురాగంతో సమష్టిగా ఉన్నవారు, కలలతో కొట్లాడుతూ ఉన్నవారు, అభిప్రాయ భేదాలతో వేరై జీవించేవారు సోదరుల్లోనే ఉన్నట్లుగా మనకు రామాయణంద్వారా తెలుస్తోంది. వారే రామాదులు, వాలి సుగ్రీవులు, రావణ విభీషణులుగా మనకు దర్శనమిస్తారు. ఈ మూడు రకాల మనస్తత్వాలున్న వ్యక్తులు సమాజంలో సహజంగా ఉంటారు. అయితే మంచినే ఆచరించాలని అందరూ కోరుకుంటారు. అప్పుడు ఉదాహరణగా రామాయణంలోని రామాదుల్ని చెప్పుకుంటారు.

## భార్యాభర్తలు

రామాయణ మహాకావ్యంలో ఉన్న భార్యాభర్తల జంటలు కొన్ని సార్వకాలికమైన సార్వజనీనమైన సందేశాన్ని హిందూసమాజానికి అందించాయి. హిందూ దాంపత్యజీవన వ్యవస్థకు రామాయణమే మార్గదర్శనం చేసిందనడంలో ఎంతమాత్రం విప్రతిపత్తిలేదు. అందులో మొదట చెప్పుకోవాల్సిన జంట సీతారాములు. రాముణ్ని ఒప్పించి మెప్పించి అతన్ని అనుసరించి కష్టాల్లో కష్టాల్ని, సుఖాల్లో సుఖాల్ని పంచుకుంది. మాయలేడి ఆకర్షణకు గురై మోసపోయి రావణుని చేజిక్కినప్పుడు తన అనాలోచిత కార్యానికి దురపిల్లింది గాని భర్తను ఎంతమాత్రం ఆడిపోసుకోలేదు. తనను పరిత్యజించిన సందర్భంలో కూడా తనకంటే ఆయనకు దేశసేవ, ప్రజానురంజక పరిపాలనే మిన్నకదా 'అని సరిపెట్టుకుంది. కాని నిండు సభలో తనను మరోసారి పరీక్షకు గురి చేసినప్పుడు విచలిత మనస్కురాలై, మూర్తీభవించిన శోకదేవతయై తల్లి ఒడిలో శాశ్వతంగా నిద్రపోయింది. ఆ ముగింపుతో పాఠకుని హృదయం కదలిపోతుంది. పాఠకుడు కూడా రామరాజు ధర్మనిష్ఠకూ సీతాదేవి మనస్వితకు జోహారులర్పిస్తాడు. అందుకే హిందువులంతా వారిని దేవుళ్ళుగాచేశారు. ఆ ఆదర్శ దంపతుల నామోచ్చారణా మాత్రంచేత సర్వపాపాలు పటాపంచలవుతాయని భావించారు. ప్రతి తల్లిలో సీతమ్మ ఉన్నట్లుగా, ప్రతి తండ్రిలో రామయ్య ఉన్నట్టుగా ఈ హిందూ సమాజం భావిస్తుంది ఇది అద్వైతం; తన భావనలోని ఆరాధనా మూర్తులతో తాను లీనమైపోయేది విశిష్టాద్వైతం.

రామాయణంలో మరోజంట మండోదరీ రావణులు. రావణుని పరాక్రమం. భక్తితత్పరతను గూర్చి ఆలోచించినప్పుడు ఎంతవాడు ఎంతటివాడు అనిపిస్తుంది. కాని అతని విషయలోలత, భోగాసక్తత, దుష్టబుద్ధి అడుగడుగునా కనిపిస్తుంటే హిమాలయమంత పేరుకు పోయిన ఈ పాప

ఖాండం ఎప్పుడు బ్రద్ధలవుతుందో కదా అని ప్రతిపతిత అనుకుంటాడు. అలాంటి రావణాసురునికి యెందరో భార్యలున్నారు. అందులో అందరి కన్నమిన్న మండోదరి, రావణుడెంత గొప్పవాడైనా మండోదరి మాట వింటాడు; కాని ఆచరించడు. సీతను తెచ్చినప్పుడు, రాముడు దండెత్తివచ్చి రాక్షస సైన్యాన్ని నాశనంచేస్తున్నపుడు మండోదరి రావణుణ్ని మందలించింది; మహోపదేశం చేసింది. భార్యగా తాను భర్తకు చెప్పాల్సింది చెప్పింది. కాని రావణుని వైరభక్తి మండోదరి మాటల్ని పెడచెవిని పెట్టింది. మండోదరి అంటే రావణునికి మంచి గురివుంది. ఆమెమీద అనురాగముంది అందుకే తాను అచలహోమం చేస్తూకూడా, మండోదరిని అంగదుడు బలాత్కారం చేస్తున్న దృశ్యకల్పనకు మోసపోయి చలించి భంగవ్రతుడయ్యాడు. చివరికి హోమసిద్ధిని పొందకుండానే యుద్ధరంగంలో అడుగిడి హతుడయ్యాడు. ఈ హిందూ సమాజంలో భర్త దుష్టప్రవృత్తి కల్గినవాడైనప్పుడు అతణ్ని మార్చడానికి భార్య ఈనాటికి మందలిస్తోంది; మంచి చెప్తోంది; అదలిస్తోంది; బెదిరిస్తోంది; మరీ వినకప్పుడు భర్తను కూడా పరిత్యజిస్తోంది; ఈ సంస్కారాలు ఈ ఆశయాలు హిందూ జీవనానికి రామాయణం నుండే సంక్రమించాయి.

రామాయణంలో నిత్యస్మరణీయమైన మరో జంట సులోచనా ఇంద్రజిత్తులు. భర్త అధర్మ పక్షంలో యుద్ధం చేస్తున్నాడని సులోచనకు తెలుసు; అలాచేయడం అతని కర్తవ్యంకూడా; పితౄణం తీర్చుకుంటున్నాడు అనుకుంది సులోచన. అందుకే తన పతివ్రతాశక్తిచేత ఇంద్రజిత్తు రామరావణ మహా సంగ్రామంలో లక్ష్మణుని బాణాలకు బలియైనట్లు కల్పించగల్గింది. అతణ్ని సురక్షితంగా తనదగ్గరికి చేర్చుకొగల్గింది. ఇంద్రజిత్తు పోయాడని లోకమనుకుంది. లోకంతో సులోచనకు నిమిత్తంలేదు. తనభర్త తనప్రక్కనే ఉన్నాడు, అదే తనకు పదివేలు అనుకుంది ఆపతివ్రతామ తల్లి.

లోకం ఏమనుకుంటేయేం తనభర్తను రక్షించుకునే శక్తి తనకున్నప్పుడు ప్రతి హైందవాంగన అందుకొరకు పూనుకోవాలని సులోచనా ఇంద్రజిత్తుల ప్రణయజీవితం తెలుపుతోంది. హిందూ సమాజంలో భార్యల కొరకుభర్తలు త్యాగం చేయడం, భర్తల కొరకు భార్యలు త్యాగం చేయడం రామాయణం లోని ఇలాంటి పాత్రలే నేర్పించాయనాలి.

రామాయణంలో దయనీయమైన మరపురాని మరోజంట ఊర్మిళా లక్ష్మణులు. ఇద్దరిలో ఎవరి జీవితాన్ని గూర్చి ఆలోచించినా గుండె చెరువై పోతుంది. పరువం, ప్రణయం, కర్తవ్యం, ముజ్జిడ్డుగా దాడిచేసినపుడు కర్తవ్యం వైపుకే మొగ్గాయి వారి మనస్సులు. పదునాల్గు సంవత్సరాలు భ్రాతృసేవా పరాయణుడై లక్ష్మణుడు చరిస్తే, పడుకున్న పక్కను వదలక ఊర్మిళ గడిపింది. భర్త మాటను జవదాటక పదునాలుగేళ్లు అయోధ్యలోనే పడివుంది. కైక అడిగిన వరాలమిషతో దుష్ట శిక్షణకై శిష్టరక్షణకై రామయ్య అడవి దారి పట్టగా సీతమ్మ ఆయన్ను అనుగమించింది. అలాంటి వారికి లక్ష్మణ్ణి తోడుగా ఉండి కార్యసాధకుడు కావాలిగా! ఈభావాలు ఊర్మిళ మనస్సులోకివచ్చాయి అందుకే పరువంలోని ప్రణయోపాసనా నిగ్రహంవైపు (ప్రణవోపాసనవైపు) నిద్రవైపు మరల్చింది.

"ఓపురుషులారా! కర్తవ్య నిష్ఠాపరాయణులై మీరు మీభార్యలకు దూరంగా ఉండొచ్చు అలాంటి సందర్భాల్లో బలీయమైన ఇంద్రియ శక్తికి బానిసలు కాకండి. జీవితంలోని అమూల్యమైన విలువల్ని పోగొట్టుకోకండి. కార్యభారం తీరాక మీరు మీభార్యల్ని కలుసుకున్నాకనే జీవనసౌఖ్యాల్ని అనుభవించండి." ఇదే లక్ష్మణ్ణి ఈ హిందూసమాజంలోని పురుషులకు నేర్పిన పాఠం.

"ఓ మహిళా మణులారా! భర్త కార్యభారం మీద దూరదేశం వెళ్ళారు. ఆసమయంలో ఇంద్రియ లౌల్యానికి గురికాక నిగ్రహంతో మెలగండి"— ఇదే హైందవాంగనకు ఊర్మిళాదేవి అందిస్తున్న సందేశం. ఈ సందేశాల్ని ఈసంస్కారాల్ని హిందూ ప్రజ ఒంట పట్టించుకుంది. రామాయణ మహామృతపానంలో హైందవం అక్షయమై అజరామరమై ఈనాటికీ వెలుగుతోంది.

వాల్మీకి మహాకవి విరచించి గానంచేసిన ఆ రామాయణంలోని ఆదర్శ వాదాలు, వర్ణాశ్రమ ధర్మనిబంధనలు, పరిత్యాగభావం, సేవాభావం, సంఘటిత శక్తి, ఆరాధనైక్యత, కుటుంబ వ్యవస్థ మొదలగు విషయాలన్నీ నాడూ నేడూ ఈ హిందూసమాజ జీవనాన్ని ప్రభావితం చేశాయనే చేస్తున్నాయనేది జగమెరిగిన సత్యం*

**"భారత్ మాతాకీ జై"**